


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :214 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 07 - ఫభ్రవరి - 2026

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 69 మంది దుర్మరణం



పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది.

షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన

ఈ పేలుడులో 69మంది మరణించగా,

169 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది.

ఇస్లామాబాద్: పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు 69మంది మరణించగా.. 169 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున మిగతా..2లో

## కేసీఆర్ ను జాతిపిత అంటే ఒప్పుకోను



జాతిపిత అనే బిరుదు ఎవరికి వారు పెట్టుకునేది కాదన్న కోదండరామ్

ఉద్యమకారులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శ

తెలంగాణ అస్థిత్వాన్ని వ్యక్తిగత లబ్ధికి వాడుకోవడం దారుణమని వ్యాఖ్య

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను తెలంగాణ జాతిపిత అంటే తాను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోనని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. జాతిపిత అనే బిరుదు ఎవరికి వారు పెట్టుకునేది కాదని... అది ప్రజలు ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ అస్థిత్వాన్ని వ్యక్తిగత లబ్ధికి వాడుకోవడం దారుణమని అన్నారు. మరోవైపు, ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన జయశంకర్ నిజమైన జాతిపిత అని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియా దేవత అని కొనియాడారు. కేసీఆర్ ఎవరికి జాతిపిత అని ప్రశ్నించారు. మిగతా..2లో

## కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే




- వారిద్దరినీ కిషన్ రెడ్డి కాపాడుతున్నారని విమర్శలు
- కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారిపోయారని ఎద్దేవా
- అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్ స్మార్ట్ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్న

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎప్పుడు అరెస్టు చేస్తారని తాను బీజేపీని ప్రశ్నిస్తున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారిద్దరినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని

## సినీ రంగ అభివృద్ధిపై సలహాలు, సూచనలు

# ఇస్తుంటారన్న ఉప ముఖ్యమంత్రి

- సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు
- టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుందని హామీ
- గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు బాధ్యతాయుతంగా తీసుకున్నారని వ్యాఖ్య



హైదరాబాద్: చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని అన్నారు. ఈ మేరకు బ్లూప్రింట్ సిద్ధం చేశామని తెలిపారు. సినిమా రంగం ద్వారా మిగతా..2లో

## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం

# తీసుకొస్తున్నాం




- కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' తరహా పథకం తెస్తున్నామన్న సీతక్క
- సర్వే చేయించి పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామన్న మంత్రి
- ప్రతి పేద కుటుంబానికి సాయం అందిస్తామని వెల్లడి

## గర్భం ఉంచాలా తుంచాలా అనేది మహిళల ఇష్టం




- మైనర్ లను అస్సలు బలవంతం చేయలేం
- గర్భాన్ని అలానే కొనసాగించమని మహిళలను బలవంతం చేయలేం
- మైనర్ 30 రోజుల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు

ఢిల్లీ : గర్భాన్ని ఉంచుకోవాలా లేదా తొలగించుకోవాలా అనే దానిపై మహిళలను, మరీ ముఖ్యంగా మైనర్ లను బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 17 ఏళ్ల బాలికకు ఉన్న 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించాలని

## మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి'

# మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్

## ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ

- మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నినాదాలు
- కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ




ఢిల్లీ : రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్ , అమెరికా డీల్ ను ట్రాప్ డీల్ గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు.

## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

# రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!

- టీవీకే చీఫ్ పిటిషన్ కొట్టివేత- ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం
- 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు- రూ.15 కోట్ల ఆదాయాన్ని దాచారని అభియోగం




ఢిల్లీ: ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ. 1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది. ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి

## మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది




- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు
- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య
- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# హరీశ్ రావు సవాల్

- సిగాచీ పరిశ్రమ మృతుల కుటుంబాలకు రూపాయి పరిహారం ఇవ్వలేదన్న హరీశ్ రావు
- రూ.1 కోటి పరిహారం ఇచ్చినట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తానన్న హరీశ్ రావు
- సిగాచీ పరిశ్రమ మాత్రమే రూ.25 లక్షలు ఇచ్చిందన్న మాజీ మంత్రి



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు ఈ ప్రభుత్వం రూ. 1 కోటి పరిహారం ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. బాధిత కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ మాత్రమే రూ. 25 లక్షల చొప్పున ఇచ్చిందని అన్నారు.సిగాచీ కంపెనీలో 54 మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి పరిహారం ఇస్తామని చెప్పి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి పురుషుల బస్సు ఛార్జీలను రెండింతలు చేశారని ఆరోపించారు.రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, తాను మంత్రిగా వస్తానని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ డబ్బులు పంపిణీ చేస్తే తీసుకోవాలని, ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డివి వట్టి మాటలేనని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పేదల వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.

## జగన్ పర్యటనలో

# విషాదం

## ఇబ్రహీంపట్నంలో ఇద్దరు మృతి

జోగి రమేష్ ఇంటి సమీపంలో పల్స్ పడిపోయి మృతి చెందిన వైఎస్సార్సీపీ నేత రాంబాబు

బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారీగేట్‌ను ఢీకొని మరో యువకుడు మృతి



## మొదటి పేజి తరువాయి

# మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది

అమరావతి : ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

# సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు

సామాజిక సందేశాలు ఇవ్వడంతో పాటు వాణిజ్య పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. చిత్ర పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పరిశ్రమకు ఎలాంటి అవసరం వచ్చినా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేకంగా చెప్పమన్నారని తెలిపారు. వారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున వారి తరఫున చెబుతున్నానని అన్నారు. గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు ఓ బాధ్యతగా స్వీకరించారని అన్నారు.

# పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం

హైదరాబాద్: తెలంగాణ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' మోడల్ ను అనుసరించి ఈ పథకానికి రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. కేరళలో ఒక సర్వే నిర్వహించారని... దాని ద్వారా 65 వేల మంది పేదలను గుర్తించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని సీతక్క తెలిపారు. అదే తరహాలో తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సర్వే చేయించి, పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి తగిన సాయం అందిస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడినా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే

ఆరోపించారు. కిషన్ రెడ్డి ఇక్కడ కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ జిల్లా బర్దీపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎంపీగా ధర్మపురి అరవింద్‌ను రెండుసార్లు గెలిపించినా నిజామాబాద్ ప్రాంతానికి బీజేపీ చేసిందేమీ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారని కానీ నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదని విమర్శించారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శమని అన్నారు. నిజామాబాద్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. తనకు కులం, మతం లేదని, అందరివాడినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లా గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నిజామాబాద్ మురికికూపంగా మారిందని విమర్శించారు. మోదీ దగ్గర ధర్మపురి అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 69 మంది దుర్మరణం

భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రార్థనల అనంతరం ఈ ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.

# కేసీఆర్ ను జాతిపిత అంటే ఒప్పుకోను

వేరే వాళ్ల ఫోన్లు దొంగచాటుగా వినేవాళ్లు జాతిపితలా అని ప్రశ్నించారు. రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందిస్తూ... జాతిపిత అంటే ఏమిటో రేవంత్ కు తెలుసా అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ చరిత్ర కేసీఆర్ దని చెప్పారు. తెలంగాణ కోసం ఎప్పుడైనా కొట్లాడిన చరిత్ర రేవంత్ కు ఉందా అని ఎద్దేవా చేశారు.

# ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని మహిళను ఒత్తిడి చేయలేం



అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది. మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదిలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ.. మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# జగన్ పర్యటనలో విషాదం - ఇబ్రహీంపట్నంలో ఇద్దరు మృతి

## మొదటి పేజి తరువాయి

అమరావతి : వైఎస్సార్సీపీ అధినేత జగన్ ఇబ్రహీంపట్నం పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకుంది. పర్యటన నేపథ్యంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. జోగి రమేష్ ఇంటి సమీపంలో వైఎస్సార్సీపీ నాయకుడు డి. రాంబాబు మృతి చెందాడు. జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన దృష్ట్యా జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న రాంబాబు ఇంటి సమీపంలోనే పల్స్ పడిపోయి కుప్పకూలాడు. సమీప ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఇబ్రహీంపట్నంలోని చిల్లకల్లు వైఎస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడిగా డి. రాంబాబు ఉన్నారు. అలాగే జగన్ ఇబ్రహీంపట్నం పర్యటనలో మరొకరు మృతి చెందారు. జగన్ పర్యటన నేపథ్యంలో బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేడును ఢీకొని భార్గవ్ అనే యువకుడు మృతి చెందాడు. భార్గవ్ ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన వారిగా గుర్తించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎక్కడ పర్యటించినా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. తాజాగా జగన్ ఎన్టీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా వైఎస్సార్సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మాజీ మంత్రి జోగి రమేష్ ను పరామర్శించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ రానున్న నేపథ్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని హల్‌చల్ చేశారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద బైక్‌లతో స్టంట్‌లు చేశారు. పోలీసులు హెచ్చరిస్తున్నా వైఎస్సార్సీపీ కార్యకర్తలు పట్టించుకోలేదు. విన్యాసాలు చేస్తూ రెచ్చగొట్టే నినాదాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా కొందరు చేతిని కోసుకుని జగన్ ఫొటోకి రక్తంతో తిలకం దిద్దారు. జోగి రమేష్ సహా పలువురు వైఎస్సార్సీపీ నేతలు అక్కడే ఉన్నా వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు. అటువైపుగా వెళ్తున్న సామాన్య ప్రజలు ఈ దృశ్యాలను చూసి ఆందోళనకు గురయ్యారు. వైఎస్సార్సీపీ శ్రేణులు ఎక్కడికక్కడా గుమిగూడడంతో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుకు అడ్డంగా వచ్చి నినాదాలు : జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన నేపథ్యంలో విజయవాడ హైదరాబాద్ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ తో పాటు, పశ్చిమ బైపాస్ వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తలు వాహనాలని నిలవరించారు. రోడ్డుకు అడ్డంగా వచ్చి నినాదాలు చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో పోలీసులు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయవాడ - హైదరాబాద్ రహదారిపై ట్రాఫిక్ ని పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు. జోగి రమేష్ నివాసానికి వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా చేరుకున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వైఎస్సార్సీపీ అధినేత జగన్ వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు గొల్లపూడి నుంచి ఇబ్రహీంపట్నం వరకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని, ట్రిపుల్ రైడ్ చేస్తున్న వాహనాలను పోలీసులు ఆపుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు వైఎస్సార్సీపీ నేత నల్లగట్ల స్వామిదాసు కారును ఆపి పరిశీలించారు. తో నరకం చూసిన ప్రజలు : రెండు రోజుల క్రితం జగన్ అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించడానికి భారీ వాహనశ్రేణితో గుంటూరు వెళ్లడంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు నరకం చవిచూశారు. ఈ దృష్ట్యా విజయవాడ పోలీసులు అప్రమత్తమయ్యారు. జోగి రమేష్ ఇంటికి నగరం గుండా కాకుండా బైపాస్ నుంచి వెళ్లాలని జగన్‌కు విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు నోటీసు జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీ మీదుగా నగరంలోకి ప్రవేశించి, జోగి రమేష్ ఇంటికి వెళ్లేలా మార్గాన్ని వైఎస్సార్సీపీ ఖరారు చేసింది. ఈ మార్గంలోకి భారీ కాన్వాయ్‌తో వస్తే ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ప్రత్యామ్నాయంగా బైపాస్ నుంచి గొల్లపూడి, నల్లకుంట మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని నోటీసులో సీపీ సూచించారు. రెండు రోజుల క్రితం జగన్ గుంటూరు పర్యటనలో నిబంధనల ఉల్లంఘనపై 5 కేసులు నమోదయ్యాయి. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో వైఎస్సార్సీపీ నేత దొంతిరెడ్డి వేమారెడ్డిపై, పెదకాకాని ఠాణాలో నూనె ఉమామహేశ్వరరెడ్డిపై కేసులు పెట్టారు. నగరపాలెం స్టేషన్‌లో నూరి ఫాతిమాపై, నల్లపాడు ఠాణాలో బలసాని

# ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

## మొదటి పేజి తరువాయి

సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే యనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు- రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!

## మొదటి పేజి తరువాయి

కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.

### రూ.1.50 కోట్ల పెనాల్టీ

సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

### వాదనలు ఏంటి

విజయ్, ఐటీ శాఖ తరఫున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30 లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్లు ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరఫున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.

### న్యాయమూర్తి తీర్పు ఇదే

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.



### విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి

పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.

# గర్భం ఉంచాలా తుంచాలా అనేది మహిళల ఇష్టం

## మొదటి పేజి తరువాయి

ఆదేశిస్తూ, శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. గర్భాన్ని తొలగించుకోవాలని కోరుకుంటున్న ఓ మైనర్ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై తీర్పునిస్తూ, సదరు బాలిక పొరుగింటి అబ్బాయితో పెట్టుకున్న సంబంధం వల్ల గర్భవతి అయ్యిందని, ఆమె ఇప్పుడు తన గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవాలని కోరుకుంటోందని ధర్మాసనం పేర్కొంది. అందుకే ఆ మైనర్ బాలిక గర్భాన్ని వైద్యపరంగా తొలగించాలని, అందుకు అవసరమైన అన్ని వైద్యపరమైన జాగ్రత్తలు పాటించాలని ముంబయిలోని జేజే ఆసుపత్రిని సుప్రీంకోర్టు ఆదేశించింది. "గర్భాన్ని కొనసాగించే మైనర్ బాలిక హక్కును న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. వాస్తవానికి ఈ గర్భం చట్టవిరుద్ధమైనది. ఎందుకంటే ఆమె ఓ మైనర్ . ఒక సంబంధం వల్ల దురదృష్టకర పరిస్థితుల్లో ఆమె గర్భాన్ని దాల్చింది. అయితే ఆ సంబంధం ఇష్టపూర్వకమైనదా లేదా ఆమెపై లైంగిక దాడి జరిగిందా అనేది ఇక్కడ సమస్య కాదు. ఆ మైనర్ బాలిక బిడ్డను కనడానికి ఇష్టపడడం లేదు. వైద్యులు మాత్రం పూర్తి



గడువు తర్వాత ప్రసవం అయితే, తల్లికి, బిడ్డకు ప్రాణాపాయం లేదని చెప్పింది. కానీ తల్లి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటే, ఆమె బిడ్డకు జన్మనివ్వాలా వద్దా అనే స్వేచ్ఛకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. ఏ మహిళనూ, మరీ ముఖ్యంగా మైనర్ బాలికను, ఆమె ఇష్టం లేకుండా గర్భాన్ని పూర్తి చేయమని న్యాయస్థానం బలవంతం చేయలేదు."

- సుప్రీం కోర్టు

ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ నాగరత్న నైతికత మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టులు ఇటువంటి నైతిక, చట్టపరమైన క్లిష్ట ప్రశ్నలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. "మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) చట్టం, 1971 ప్రకారం, నిర్దేశించి దాని కంటే ఎక్కువ కాలం తర్వాత గర్భస్రావం చేయడానికి వైద్యులు నిరాకరిస్తారు. కానీ న్యాయస్థానం వైద్యపరమైన గర్భస్రావం విషయంలో జోక్యం చేసుకోకపోతే, ప్రజలు నకిలీ వైద్యుల వద్దకు, చట్టవిరుద్ధ వైద్య సంస్థల వద్దకు వెళ్తారు. అది వారికి సురక్షితం కాదు. ఈ కేసులో గర్భాన్ని కొనసాగించడానికి మైనర్ చాలా స్పష్టంగా ఇష్టపడడం లేదు. ఇదే నిర్ణయాత్మకమైన అంశం. దీనిపై తీర్పు ఇవ్వడం మాకు కూడా కష్టమే. కానీ వేరే మార్గం లేదు. మేము ఆ బిడ్డకు జన్మనివ్వమని బలవంతం చేయాలా ఎందుకంటే పుట్టబోయే బిడ్డ కూడా అంతిమంగా ఓ ప్రాణమే. అయితే ఇక్కడ మరొక ప్రశ్న ఉంది. ఆమె 24 వారాలకే గర్భాన్ని తొలగించుకోగలిగితే, 30 వారాలకు ఎందుకు చేసుకోకూడదు పైగా సదరు మైనర్ బాలికకు ప్రసవించడం ఇష్టం లేదు" అని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన న్యాయవాది, 'వైద్య నివేదికల ప్రకారం, ఈ రోజు బిడ్డ పుట్టడానికి అనుమతించినా, బిడ్డ ప్రాణాలతో ఉంటుంది. తల్లి కనుక బిడ్డను ఉంచుకోవడానికి ఇష్టపడకపోతే, ఆ బిడ్డను అనాథాశ్రమానికి అప్పగించవచ్చని గతంలో హైకోర్టు అభిప్రాయపడింది' అని సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపారు. వాదనలు విన్న సుప్రీం కోర్టు, ప్రస్తుతానికి ఆసుపత్రి సౌకర్యార్థం తీర్పులోని ప్రధాన భాగాన్ని విడుదల చేస్తామని, పూర్తి వివరాలతో కూడిన ఆర్డర్ త్వరలో వస్తుందని తెలిపింది.

# 'మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి'- మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్

## మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో



పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు. "నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

### ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే!

అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమేశ్ ఆరోపించారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## 26 వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సాగర్



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని 26వ వార్డులో బిజెపి అభ్యర్థి గాండ్ల సాగర్ ప్రచార కేంద్రంలో గడపగడపకు తిరుగుతూ బిజెపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ తనను అత్యధిక మెజార్టీతో 26 వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని పైడి రాకేష్ రెడ్డి నాయకత్వంలో ఆర్మూర్ కు నిధులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని గాండ్ల సాగర్ హామీ ఇస్తూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తన నైతృత్వంలో బిజెపిని బలపరిచి బిజెపి తమ ఓటు వేసి ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని 26వ కౌన్సిలర్ గా గెలిపించాలని బిజెపికి ఓటు వేయాలని ప్రజా సమక్షంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో తిరుగుతూ తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ 26వ వార్డు నుంచి బిజెపి బలపరిచిన అభ్యర్థి ప్రజా సమక్షంలో అయన కోరారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

స్పీకర్ సహకారంతో 8వ

వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

వార్డులో సిసి రోడ్లు

అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తా

అర్హులను ఇందిరమ్మ

ఇండ్లు పెన్షన్లు నూతన రేషన్ కార్డులు అందిస్తా

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య అన్నారు. శుక్రవారం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. 8వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు.మీ కుటుంబంలో ఒకరిగా మలుచుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

ఎంపీ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరుస్తా

ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో

ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తా

బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల అనిల్ కుమార్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని బిజెపి పార్టీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల అనిల్ కుమార్ వార్డు ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం 2వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల అనిల్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 2వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలిగా పనిచేస్తానని ఆమె అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశానని అన్నారు. ఎంపీ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేస్తానని అన్నారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్ల నిర్మాణం చేస్తానని స్పష్టం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పెన్షన్లు నూతన రేషన్ కార్డులు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా భావించి నన్ను ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు ప్రజలు బిజెపి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్ధ పదార్థాలతో

## నిండిన వికలాంగుల కాలనీ చెరువు రోడ్డు

చికెన్ వేస్టేజి బత్తసంచుల మూటలు కట్టివేస్తున్నారు దానివల్ల దుర్వాసన..

మున్సిపల్ అధికారులు సమీపంలోని చికెన్ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలి..





**విజేత,మేడ్చల్ ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ మున్సిపల్ అధికారులకు విన్నపం బూడిద వెంకటేష్ అను నేను సామజిక సేవకుడని చెన్నాపురం నుండి వికలాంగుల కాలనీ రోడ్ చెరువు మోరి పైపు ప్రక్కన చికెన్ షాపుల వాళ్ళు ఎవ్వరు చూడని టైంలో భారీ గా చికెన్ వేస్టేజి బత్తసంచుల మూటలు కట్టివేస్తున్నారు దానివల్ల విపరీతమైన దురువాసన కుక్కల గుంపు జమ అవుతుంది వీధి లైట్స్ కూడాలేవు యాక్సిడెంట్ జరుగుతున్నాయి మున్సిపల్ అధికారులు దయచేసి వెంటనే చికెన్ షాపుల వారిపై తగిన చర్య తీసుకోగలరు.

# ములుగు మున్సిపాలిటీ

## 7వార్డు ఇంచార్జిగా ఆకుతోట చంద్రమౌళి



**విజేత,ములుగు :** ములుగు మున్సిపాలిటీ 7వార్డు ఇంచార్జి గా బాధ్యతలు అప్పగించిన ములుగు మున్సిపాలిటీ ఇన్చార్జి మాజీమంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ మరియ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి మాజీ గ్రంధాలయం ఛైర్మెన్ గోవింద్ నాయక్ , టౌన్ అధ్యక్షుడు విజయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి 20 కౌన్సిలర్ అభ్యర్థులలో 7 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బైకాని సునీత ఓదెలు (బుల్లెట్) అత్యధిక మెజారిటీ తో గెలిపించి కేసీఆర్ కానుకగా ఇస్తానని తెలిపారు.

# 2వ వార్డులో దూసుకుపోతున్న కారు ప్రచారం

ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతాం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మిస్తాం

బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్మవత్ ప్రకాష్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ బర్మవత్ ప్రకాష్ అన్నారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారంవికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ధన్నారంలో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. వార్డులోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వార్డు ఓటర్లు నన్ను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో అన్ని వార్డులలో కంటే 2వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులచే వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని ఆయన కోరారు. తన నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రచారంలో వార్డు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి చేరికలు -కాంగ్రెస్‌కు గుడ్‌బై..



**విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పరకాల మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒంటేరు బాబు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి ఒంటేరు బాబు గారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాను బిఆర్ఎస్‌లో చేరినట్లు ఒంటేరు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

స్పీకర్ సహకారంతో 2వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

వార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తా

అర్హులను ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు నూతన రేషన్ కార్డులు అందిస్తా

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల సుధాకర్







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల సుధాకర్ అన్నారు. శుక్రవారం 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 2వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. 2వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు.మీ కుటుంబంలో ఒకరిగా మలుచుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉన్నతస్థాయికి ఎదిగి సమాజానికి సేవచేయాలి

కొంగరవెంకటేశ్వరరావు, మోదుగువేలాద్రి, టి జి ఓ



**విజేత ఖమ్మం :** విద్యార్థులు తాము ఇష్టపడిన కోర్సులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సహాయపడాలని వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు, టిజిఓ అధ్యక్షులు కొంగరవెంకటేశ్వరరావు, ఖమ్మం ఎస్టిఓ, టిజిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి కోరారు.శుక్రవారం నాడు స్థానిక కృషిభవన్ లోఖమ్మం నగరానికి చెందిన తూములూరి సత్యనారాయణ, సరిత దంపతుల కుమార్తె వైద్య విద్యార్థిని అయిన తూములూరి నవ్య ఉషస్విని కి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత గా అందిస్తున్న ఇరవై వేల రూపాయలు చెక్కును ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తో కలసి కొంగరవెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అందజేశారు. విద్యారంగంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత గా నిలుస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అద్భుతంగా ఉన్నాయని కొంగరవెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అన్నారు. కార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లా ప్రధానకార్యదర్శిరాయలరవికుమార్, ఊడుగుసుధాకర్రావు, వెంకటాచారి, బచ్చుజగ్గయ్య, విద్యార్థిని తల్లి తూములూరి సరిత తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి 30,31,32, వార్డ్ ల లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని వార్డలో ఎన్నికల ప్రచారంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వార్డ్ ప్రజలను కోరారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో బెల్లంపల్లి పట్టణం అభివృద్ధి సంక్షేమం పదంలో ముందుకు దూసుకెళ్తుంది అన్నారు.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, సిసి డ్రైన్స్, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రోడ్డు వెడల్పు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నాకు ఒక్క అవకాశం

## ఇవ్వండి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

అభివృద్ధి చేయడానికి వస్తున్న ఆశీర్వదించండి.

కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దారు రాఘవేందర్ రావు.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 9 వార్డు కౌన్సిలర్ గా నన్ను ఆశీర్వదిస్తే, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ. 25కోట్ల రూపాయల నిధులతో 9వ వార్డును మున్సిపల్ లోనే ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దారు రాఘవేందర్ రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దారు రాఘవేందర్ రావు 9వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 9వ వార్డులో ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీరులో హోల్టేజ్ మొదలైన సమస్యలను గుర్తించమని, కాబట్టి నాకు ఒక అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకు ఓటు వేసి 9వ వార్డు కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే వార్డులోని సమస్యలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 25 కోట్ల రూపాయలతో 9వ వార్డును మున్సిపల్ లోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానన్ని అయన తెలిపారు. అలాగే 9వ వార్డులో ఎన్నికల ముందే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇప్పటికే 2 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఈ 11వ తేదీన జరిగే ఎన్నికల పోరులో "హస్తం" గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, భాషయ్య, సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల్లో ఉంటూ వార్డు అభివృద్ధికి తోడ్పడత




**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 28వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిప్ప అర్చన – మనోహర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తమను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన అన్నారు. చిప్ప మనోహర్ మాట్లాడుతూ నేను వార్డు సభ్యుడు కాదు అనే ఎలిగేషన్ నమ్మవద్దని కోరారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని అన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పి మాట తప్పకుండా ఇచ్చారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడానికి ధైర్యం సరిపోక రేషన్ కార్డు అనే పేరు ను కూడా మర్చిపోయే విధంగా చేసింది కానీ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు సమకూర్చారు. గత వార్డు పాలకులు వార్డు ను పట్టించుకోక పోగా అన్ని విధాలుగా వెనుకబడి పోయిందన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వార్డు అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు.

# ఉన్నతస్థాయికి ఎదిగి సమాజానికి సేవచేయాలి

కొంగరవెంకటేశ్వరరావు, మోదుగువేలాద్రి, టి జి ఓ



**విజేత ఖమ్మం :** విద్యార్థులు తాము ఇష్టపడిన కోర్సులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సహాయపడాలని వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు, టిజిఓ అధ్యక్షులు కొంగరవెంకటేశ్వరరావు, ఖమ్మం ఎస్టిఓ, టిజిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి కోరారు.శుక్రవారం నాడు స్థానిక కృషిభవన్ లోఖమ్మం నగరానికి చెందిన తూములూరి సత్యనారాయణ, సరిత దంపతుల కుమార్తె వైద్య విద్యార్థిని అయిన తూములూరి నవ్య ఉషస్విని కి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత గా అందిస్తున్న ఇరవై వేల రూపాయలు చెక్కును ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తో కలసి కొంగరవెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అందజేశారు. విద్యారంగంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత గా నిలుస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అద్భుతంగా ఉన్నాయని కొంగరవెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అన్నారు. కార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లా ప్రధానకార్యదర్శిరాయలరవికుమార్, ఊడుగుసుధాకర్రావు, వెంకటాచారి, బచ్చుజగ్గయ్య, విద్యార్థిని తల్లి తూములూరి సరిత తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కోమటి పల్లి గ్రామం లో పాఠశాలకు ఫర్నిచర్ బహుకరించిన నూతన పాలక వర్గం..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( ఫిబ్రవరి 6 ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పెద్ద కోమటీ గ్రామంలో గల పాఠశాలకు రూ. 9 వేల ఫర్నిచర్ ను నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సప్పిడి ఇందిరా-రామస్వామి, ఉప సర్పంచ్ గడ్డం రమేష్ గౌడ్, వార్డు మెంబర్స్ మెరుగు సురేష్ గౌడ్, మంద దశరథం, దర్శనాల కోమల, దుంద్ర సుమలత, అప్పం రజిత, గద్దల షామిలి, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేన, వివో అధ్యక్షురాలు మెరుగు శారద లు కలిసి పాఠశాలకు కొత్త గ్యాస్ కనెక్షన్, 5 కుర్చీలను బహుకరించారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఫర్నిచర్ ను బహూకరించిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి,6) :** ఈనెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గణపురం మండలం చెల్పూరు గ్రామ శివారులో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభకు రానున్నారని, అట్టి సభకు సంబంధించిన ఏర్పాట్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. హెలీ ప్యాడ్, వాహనాల పార్కింగ్, విద్యుత్, మంచినీరు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. వేదిక ఏర్పాటు పనులను స్పీడప్ చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# రైతులకు యూరియా కష్టాలు తీర్చలేని రాష్ట్ర ప్రభుత్వం

యాప్ ద్వారా కాకుండా రైతులకు నెరుగా

ఎటువంటి కొరత లేకుండా యూరియా ను అందించాలి.

తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి

వూకంటి రవికుమార్ డిమాండ్.



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి రైతులకు నేటికీ యూరియా కష్టాలు తీర్చలేని రాష్ట్ర ప్రభుత్వమని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రము లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం యాప్ ద్వారా రైతులకు యూరియా అందిస్తోందని దీని వల్ల స్తానిక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొబైల్ యాప్ ద్వారా యూరియా ను కోనుగోలు చేయాలంటే సామాన్య రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కు యూరియా కష్టాలు తీర్చేది ఎప్పుడూ రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు గతం మాదిరిగా నెరుగా ఎటువంటి కొరతలు లేకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందుల పై అధిక దోపిడీ ని అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగు పంటల అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు గోపగాని లక్ష్మీ నర్సయ్య, గొగ్గల ఆదినారాయణ,వర్సా శ్రీరాములు,బైరు ప్రసాద్,శనగాని వినోద్,పెంకె భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

గడప గడప ప్రచారంలో ముందంజలో ఉన్న అరుణ ప్రభాకర్ రెడ్డి

ఉన్నంత విద్యావంతుడు కావడంతో ప్రజలనుంచి మిశ్రమ స్పందన

వార్డులో వున్న సమస్యలే తన ఎజెండగా ప్రచారంలో ఓటర్లకు తెలియజేస్తూ

ముందుకు సాగుతున్న వైనం



**అక్షర విజేత పటాన్చెరువు :** పని చేసేవారికి పట్టం కట్టాలని స్వతంత్ర అభ్యర్థి అరుణ ప్రభాకర్ రెడ్డిని గ్యాస్ స్టవ్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని వారు కోరుతున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ని 2వ వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వసంత అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని గ్యాస్ స్టవ్ గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఉన్నంత విద్యావంతుడు కావడంతో ప్రజా సమస్యలను క్రషర్ మిషన్ల బాధనుండి ప్రజల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు ఇస్నాపూర్ మున్సిపాలిటీ రెండో వార్డులో ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తన గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

విద్యార్థుల భోజనం లో పురుగులు,

ఉడికిఉడకని భోజనం తల్లిదండ్రులు ఆందోళన

విద్యార్థినీలకు న్యానత లేని భోజనం పెడుతున్నా ఎస్ఓ

మహేశ్వరి ను వెంటనే సస్పెండ్ చేయాలి.

ఎస్ఎఫ్ఐ మండల నాయకులు

ముదిగొండ ప్రశాంత్ డిమాండ్.





**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ మహేశ్వరి ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. తల్లిదండ్రుల సమాచారం మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు ముదిగొండ ప్రశాంత్ హాస్టల్ వద్దకు వెళ్ళి విద్యార్థిని తీగుళ్ళ గౌతమి ని సమస్యలు ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్తూర్బా గాంధీ పాఠశాల నందు విద్యార్థినీలు భోజనం లో పురుగులు,దోడ్డు బియ్యం ఉడికిఉడకని భోజనం తో రాత్రి సమయంలో కడుపులో నొప్పి వస్తుందని విద్యార్థినిలు ఎస్ఎఫ్ఐ దృష్టి కి తీసుకు వచ్చారని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థినుల సంక్షేమం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని ములకలపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల లో అవేవీ పెట్టినట్లు గా ఎస్ఓ మహేశ్వరి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఉడికిఉడకని అన్నం తిని రాత్రి సమయంలో కడుపులో మంట నోప్పి వస్తుందని విద్యార్థినిలు తమకు తెలిపారని విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నపటికీ పట్టిపట్టానట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎస్ఓ మహేశ్వరి ని హాస్టల్ లో భోజనం రూచికరం లేదని విద్యార్థీనీలు ఎవరైనా తల్లిదండ్రులకు తెలియపరిస్తే ఆ విద్యార్థినీని టార్గెట్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. రుచికరమైన భోజనం పెట్టడం లేదని పిల్లలు తల్లిదండ్రుల వెళ్లి ఎస్ఓ మహేశ్వరి ను ప్రశ్నిస్తే అనేక సందర్భాల్లో కేసులు పెడతామని బెదిరింపులకు దిగినట్లు తల్లిదండ్రులు తెలిపారని అన్నారు. ములకలపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థుల సమస్యల పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎస్ఓ ఒంటేద్దు పోకడాలను అరికట్టాలని వెంటనే ఎస్ఓ మహేశ్వరి ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా హాస్టల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, చందు, సింధూ, ప్రియ, లావణ్య, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుంది

ఇల్లందు మున్సిపల్ 11, 12,13 వ వార్డులలో ఎన్నికల

ప్రచారంలో మల్లి బాబు యాదవ్





**విజేత ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రమే పల్లెలతో పాటు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ప్రాంతాలకు చేసింది ఏమీ లేదని, ఇల్లందు 12వ వార్డు అభ్యర్థి సోదరీమణి రంప రమ్య ని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గత మూడు రోజుల నుండి పర్యటిస్తున్న మల్లి బాబు యాదవ్ శుక్రవారం నాడు 11 12 13 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలోని అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని విస్మరించిందని, పది సంవత్సరాలపాటు పరిపాలించి తెలంగాణను నిలువు దోపిడీ చేసిందని, అలాంటివారు మళ్లీ వచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పే మోసపూరితమైన మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కేవలం రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పారదర్శకంగా అనేక పథకాలను అవినీతికి తావు లేకుండా మంజూరు చేసిందని, మన మంత్రి పొంగులేటి శ్రీనన్న ప్రత్యేక శ్రద్ధతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 11 13 వార్డుల అభ్యర్థులు వెంకటలక్ష్మి, సాయి సుధా జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ ధనియాకుల హనుమంతరావు,తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, దమ్మాలపాటి సత్యం, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, వెంకన్న మద్ది జంపయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్ది ని హరిబాబు , గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, ఎ.మధు, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, కోపెల్ల రవి గంగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం



అందుబాటులో ఉంటాను ఆదరించండి.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 2వ వార్డు అభ్యర్థి నీళ్ల భాను గౌడ్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** గతంలో అభివృద్ధి చేశాను మళ్లీ గెలిపిస్తే అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నాను. చెయ్యి గుర్తుపై ఓటు వేసి ఆదరించండి అని నీళ్ల భాను గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీళ్ల భాను గౌడ్ శుక్రవారం వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరిగి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో రెండవ వార్డు నుండి గెలుపొందిన అనుభవంతో వార్డుపై పూర్తి అవగాహన ఉన్నదని, 2వ వార్డ్ అంటేనే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి పాతబస్తీ అని గత ప్రభుత్వం లో చేయలేని పనులను నేను ఇక్కడికి కౌన్సిలర్ గా చేయించడం జరిగిందన్నారు. సుమారు 5 కోట్ల రూపాయలతో వార్డులు అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. 10 సంవత్సరాలుగా రాని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడం జరిగింది, ప్రతి రేషన్ కార్డు పై సన్నబియ్యం ఇవ్వడం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇవ్వడం జరిగింది మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ వాడికి 17 ఇండ్లు మంజూరయ్యాయి. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా నేను ఎన్నికైన తర్వాత పెన్షన్ రాని వృద్ధులకు వికలాంగులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహా సహకారాలతో అర్హులందరికీ పెన్షన్ ఇప్పిస్తామని, మైనార్టీ సోదరులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, యాదవ సోదరులకు యాదవ సంఘం నిర్మాణం, ముదిరాజ్ స్మశాన వాటిక స్నానపు గదుల నిర్మాణం, గౌడ సోదరులకు కాటమయ్య గుడి నిర్మాణానికి సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజల కోసం పార్కు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం, నా సొంత డబ్బులతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి ఉచితంగా ప్రజలకు అందిస్తానన్నారు, ఈ 11వ తేదీన జరిగే ఎన్నికలలో మీ గుండెలపై చేయి వేసి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను వేడుకున్నారు.

# అభివృద్ధి "విధ్వంసం" డిజె ఎఫ్ డబ్ల్యు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు





**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** డిజె ఎఫ్ డబ్ల్యు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో సాగుతున్న గుట్టల విధ్వంసం పర్యావరణ సమతుల్యతను దారుణంగా దెబ్బతీస్తోంది. గుట్టలే కదా అని తేలిగ్గా తీసుకుంటాం.. కానీ, గుట్టలు వర్షపు నీటిని పట్టి ఉంచి, భూమిలోకి ఇంకేలా చేస్తాయి. వీటిని పిండి చేయడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, బోర్లు అన్ని ఎండిపోతున్న పరిస్థితి అనేకచోట్ల కనిపిస్తోంది. అంతేకాదు, జీవవైవిధ్యం కూడా దెబ్బతింటున్నది. నెమళ్లు, కుందేళ్లు, అరుదైన వనమూలికలకు ఈ గుట్టలే నివాసాలు. నేడు క్రషర్ల ధాటికి ఇవి అంతరించి పోతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట, హన్మకొండ, దామెర, కాజీపేట శివార్లు, ధర్మసాగర్, స్టేషన్ ఘన్‌పూర్, కురవి, కేసముద్రం, నల్లబెల్లి తదితర పరిసరాల్లో స్టోన్ క్రషర్ల జోరు పెరిగింది. కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా డాంబర్ ప్లాంట్లు వెలిశాయి. ఇంకొన్ని చోట్ల గ్రానైట్ తవ్వకాలు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలోని ఎకరాలకు అనుమతి తీసుకుని, వందల ఎకరాల్లో గుట్టలను నామరూపాలు లేకుండా చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ శూన్యంగా మారడంతో క్రషర్ల నుండి వచ్చే దుమ్ము చుట్టుపక్కల పంటలు పండకుండా నష్టాన్ని చేకూరుస్తుండటంతో పాటు, ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పడే పరిస్థితికి బలవంతంగా నెట్టివేస్తున్నారు. ఇక నిబంధనల ప్రకారం వాడాల్సిన దానికంటే ఎక్కువ శక్తివంతమైన పేలుడు పదార్థాలను వాడుదుతున్నారు. దీంతో సమీపంలోని ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయి. దద్దరిల్లి పోయే పేలుడు పదార్థాల శబ్దాలు కూడా ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ప్రశ్నించే వారులేక, ఒకవేళ ప్రశ్నించినా, ఫిర్యాదులు చేసినా చర్యలు చేపట్టే అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి... నగరాలు, గ్రామాల చుట్టూ రక్షణ కవచాల్లా ఉన్న గుట్టలు నేడు వెంచర్ల పేరుతో, కంకర క్వారీల పేరుతో మైదానాలుగా మారుతున్నాయి. అడవుల నరికివేత, కొండల పిండి కొట్టడం వల్ల అకాల వర్షాలు లేదా తీవ్రమైన కరువు ఏర్పడుతుంది. గాలిలో ధూళి కణాలు పెరిగి ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతాయి. సహజ సిద్ధమైన గాలి మళ్లింపు లేక నగరాల్లో ఉక్కపోత పెరుగుతుంది. ఈ పర్యవసనాల ఫలితం ఇప్పటికే చూస్తున్నాం.. అభివృద్ధి అవసరమే, కానీ అది పర్యావరణాన్ని బలిపెట్టి చేసేది కాకూడదు. అధికారులు నిబంధనలు ఉల్లంఘించే క్రషర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఈరోజు మనం కొండలను మింగేస్తే, రేపు పర్యావరణం మనల్ని మింగేస్తుంది..అన్న సత్యాన్ని గ్రహించి ప్రజలు కలిసికట్టుగా గుట్టలను కాపాడుకోవాలి..డిజె ఎఫ్ డబ్ల్యు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరారు.

# పిలిస్తే పలికే వ్యక్తిగా గ్రామస్తులకు అందుబాటులో ఉండి సేవ చేస్తా



కారు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ గా ఆశీర్వదించండి.

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

ఆకుల సురేష్.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం 13వ వార్డు కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే "పిలిస్తే పలికే వ్యక్తిగా ప్రజలకు అందుబాటులో ఉండి" వార్డును అభివృద్ధి దిశగా పని తీసుకువెళ్తానని ఆకుల సురేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో కాలయాపన చేస్తూ గడిచిన 25 నెలలో చాలా హామీలు నెరవేర్చలేదని, ముఖ్యంగా మహిళలకు నెలకు 2500/- రూపాయల హామీ, వృద్ధులకు 4,000/- రూపాయల పెన్షన్, వికలాంగులకు 6,000/- పెన్షన్, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఆడపిల్లల పెళ్లిలకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థినిలకు స్కూటీ, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు మొదలవు హామీల కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో విఫలమైందన్నారు. కాబట్టి రానున్న ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలలో 13 వార్డు కౌన్సిలర్ గా ఈ 11 వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు "కారు" గుర్తుపై వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

**నన్ను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డుకు చేసే పనులు.**

వార్డు సమస్యల్లో ప్రధానమైనటువంటి అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సమస్య ఇతర సమస్యలపై దృష్టి సారించి, 14 ఫైనాన్స్ 15 ఫైనన్స్ నిధులను వినియోగించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఈ వార్డులో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన పనులే కనబడుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఒక పని కూడా చేయలేదని నేను 24 గంటలు ఈ వార్డులోనే ఉండి పరిశీలిస్తున్నాను కాబట్టి ఇక్కడ సమస్యలపై పూర్తి అవగాహన నాకు ఉంది ఒక ప్రణాళిక ప్రకారం వాడిని అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించాలని వార్డు ప్రజలను కోరారు.

# నగర పాలక సంస్థ విధులను పకడ్బందీగా నిర్వహించాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

నిర్వహణ ప్రణాళిక తయారు చేయాలి

చెత్త రవాణా వాహనాలకు

జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ ఏర్పాటు.

సిసి రోడ్ల, డ్రైయిన్ లను 100 శాతం గ్రౌండ్ చేయాలి

ఆస్తి పన్ను చెల్లించని భవనాలపై

రెవెన్యూ రికవరీ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు

4 వారాలలో అండర్ గ్రౌండ్

డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్

పనితీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**విజేత ఖమ్మం :** నగరపాలక సంస్థ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

నగరంలో పారిశుధ్యం మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని, మరొకసారి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చెత్త వాహనాల మూవ్ మెంట్ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని, పారిశుధ్య కార్మికుల హాజరు నమోదులో ఎఫ్.ఆర్.ఎస్. విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా నగరంలో కనీసం 1000 ఓపెన్ ప్లాట్ లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో మీడియన్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, డస్ట్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగులు, పోస్టర్ లు అనుమతి లేకుండా పెట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులు, పోస్టర్లను తొలగించాలని, మరొకసారి అనుమతి లేకుండా పబ్లిక్ ప్రదేశాలలో పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో నూతనంగా కొనుగోలు చేస్తున్న 4 వాహనాలు త్వరగా డెలివరి వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో డస్ట్ ఇబ్బంది లేకుండా, పేవ్ మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో మంజూరైన సిసి రోడ్ల, డ్రైయిన్ లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణం త్వరగా నాణ్యతతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పర్యవేక్షణకు డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎఫ్.ఎస్.టీ.పి. మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై ప్రతివారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి మొదటి వారం నాటికి ఫుట్ పాత్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని, నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే వెంటనే సంబంధిత భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. నగరంలో డిఫాల్టర్ లను గుర్తించి వారికి వాటర్ సప్లై కట్ చేయాలని, ఇండ్లను, భవనాలను సీజ్ చేయాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ కార్యక్రమం అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాణిజ్య సముదాయాల ఆస్తిపన్ను వసూలు కూడా 33 శాతం మాత్రమే ఉందని, పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు వెంటనే రద్దుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీకి పన్ను కట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. మీడియన్ మీద మొక్కలకు డ్రిప్ పైప్ లైన్ ద్వారా వాటర్ అందించాలని, పార్కులలో పచ్చదనం మెయింటైన్ చేసేందుకు వాటరింగ్ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. నగరంలో నూతనంగా వేస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, ఫుట్ పాత్ లపై ఎటువంటి ర్యాంప్ నిర్మాణాలకు కూడా అనుమతించవద్దన్నారు. రోడ్డు విస్తరణ జరిగే చోట తప్పనిసరిగా పేవ్ మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. వాయు కాలుష్యానికి ముఖ్య కారణం రోడ్డు మీద ఉండే డస్ట్ కారణంగా ఉంటుందని, దీని నివారణకు మనవంతు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. నగరానికి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ లలో అవసరమైన మరమ్మత్తులు చేస్తే విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, ఈ పనులను 3 వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఎస్.టి.పి. ల నిర్మాణానికి అవసరమైన భూములు ఫిబ్రవరి 15 నాటికి అప్పగిస్తామన్నారు. నగరంలో పెండింగ్ ఉన్న 1.6 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను అదనపు లేబర్ పెట్టి 4 వారాల్లో పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద నగరంలో ఉన్న కుక్కలను నగరానికి దూరంగా షెల్టర్ ఏర్పాటు చేసి తరలించాలని అన్నారు. నగరంలో వీధి కుక్కలకు ఎవరు ఫీడ్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కుక్కలకు అన్నం పెట్టడం వలన అలవాటుగా మారి, అన్నం దొరకని రోజు అవి దాడులకు పాల్పడుతున్నాయని, ఈ అంశం ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో ఎక్కడా డార్క్ ఏరియా ఉండకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలు, మోసపు మాటలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది







రాష్ట్రం లో తాగు, సాగునీటి కష్టాలు, విద్యుత్ కోతలు

లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్

కసీఆర్ పాలనలోనే వైరా

మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది

ఆనాడు ఎన్టీఆర్ కాంగ్రెస్ కి

వ్యతిరేకంగా తెలుగుదేశం స్థాపించారు

సీపీఎం, సీపీఐ నాయకులతో కలసి వైరా మున్సిపల్

ఎన్నికల ప్రచారం లో మాజీ ఎంపీ నామ.

**విజేత వైరా :** మాయమాటలు, మోసపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఖమ్మం మాజీ ఎంపీ, మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి లతో కలిసి వైరా 5వ వార్డు బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, 6వ వార్డు సీపీఎం అభ్యర్థి మాదినేని రజిని, 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మాదినేని సునీత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000, దివ్యాంగులకు రూ.6000 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డల పెళ్లికి 'కళ్యాణ లక్ష్మీ', 'షాదీ ముబారక్' పథకాల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించామని, దానికి తులం బంగారం కలిపి ఇస్తామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తాగునీరు, సాగునీరు, విద్యుత్ కోతలు లాంటి సమస్యలు లేకుండా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని టీడీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అనేక చోట్ల టీడీపీ శ్రేణులు తమతో కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ పాలనలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

# పీసీసీ అధ్యక్షులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి

పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అభివృద్ధిపై ప్రశ్నించే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా పసుపు రైతుల కలగా ఉన్న జాతీయ పసుపు బోర్డు నిజామాబాద్ గడ్డపై సాకారమైందని, దీనితో పసుపు ధరలు పెరిగి, పసుపు పంట పసిడి పంటగా మారే దిశగా చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఏడు ఆర్వోబీల (మాధవ్ నగర్, మామిడిపల్లి, అడివిమామిడిపల్లి, అర్సపల్లి, గోవింద్‌పేట్, బోధన్ తదితర ప్రాంతాలు) నిర్మాణంతో ఇందూరు నగర రూపురేఖలు మారుతున్నాయని, మహంతం, దర్యాపూర్, జానకంపేట ప్రాంతాల్లో ఆర్‌యూబీల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. రూ.53 కోట్ల వ్యయంతో నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, అలాగే ముద్కేడ్ -- డోన్ స్టేషన్‌ల మధ్య 418 కిలోమీటర్ల డబ్లింగ్ ప్రాజెక్టుకు, పటాన్ చెరు -- ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, పనులు శరవేగంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఆర్మూర్ -- జగిత్యాల -- మంచిర్యాల రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, బోధన్- బాసర- భైంసా మార్గం ద్వారా నూతన జాతీయ రహదారి ఏర్పడిందని, అంతే కాకుండా వందల కిలోమీటర్ల మేర బోధన్- నిజామాబాద్, నిజామాబాద్ - ఆర్మూర్ మార్గాలలో రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సిఆర్ఎఫ్ లాంటి పథకాల ద్వారా 26 రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అలాగే మూడు కేంద్రీయ విద్యాలయాలు, రెండు నవోదయ విద్యాలయాలను మన ప్రాంతానికి తీసుకురావడంతో వందలాది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని, మూడు కొత్త పోస్టాఫీసులు ఏర్పాటు చేయడంతో ప్రజలకు తపాలా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయని, పీ ఎఫ్ కార్యాలయంలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం వలన, 28,000 పైగా బీడీ కార్మికుల వివరాలు సరి చేయబడినాయన్నారు. ఇందూరు పార్లమెంట్ ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన "అర్వింద్ ఫర్ అస్" హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా గల్ఫ్ లో మృతి చెందిన 141 మృతదేహాలను, గల్ఫ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 508 మందిని స్వదేశానికి రప్పించడం జరిగిందని, పార్లమెంట్లో నేను మాట్లాడిన ఆపరేషన్ మలేషియా, ఆపరేషన్ మయన్మార్ ద్వారా వేల మందిని భారత ప్రభుత్వం స్వదేశానికి తీసుకురాగలిగిందని ఆయన పేర్కొన్నారు. ఇవే కాకుండా మౌలిక వసతులు, రవాణా, విద్య, వ్యవసాయం, తపాలా, వీధి వ్యాపారులకు , యువతకు ముద్ర లోన్లు , ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమాల ద్వారా వేలాది కోట్ల రుణాల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అమలయ్యాయని, ఇవన్నీ రూపాయి కమిషన్ లేకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా రూపొందించబడ్డాయన్నారు. ఈ పనులన్నీ కూడా గడిచిన 7 సంవత్సరాలలో జరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే ఆర్మూర్- ఆదిలాబాద్, బోధన్ బీదర్ రైల్వే లైన్ ల ఏర్పాటు, నిజామాబాద్ మీదుగా వందే భారత్ రైలు, ముద్ ఖేడ్- డోన్ డబ్లింగ్ లైన్ పనులు పూర్తయిన వెంటనే ముంబై, ఢిల్లీకి మరిన్ని కొత్త రైళ్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ఇవన్నీ కేవలం ట్రైలర్ మాత్రమేనని, ముందు ముందు జరిగేది ఇంకా ఉందని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి సూచించారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మీ బాధ నా బాధ మీ సమస్య నా పోరాటం

మీరు ఇచ్చే ఓటుకు నా జీవితంతం సేవా సమాధానం

ప్రజల కన్నీళ్లు తుడవడానికే రాజకీయంలోకి వచ్చా

2వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న నిచ్చకోల వంశీకృష్ణ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీలో 2వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నిచ్చకోల వంశీకృష్ణ బరిలోకి దిగారు. ప్రజల మనిషిగా ఇప్పటికీ మంచి గుర్తింపు ఉన్న ఆయన, ప్రచారంలో బహు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. వార్డు సమస్యలను తన సమస్యలుగా తీసుకుని. ప్రజలతో మమేకమై పని చేసే నాయకుడిగా నిచ్చకోల వంశీకృష్ణ కి పేరుంది. త్రాగునీరు,డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సమస్యలను పరిష్కరించి 2వ వార్డులో స్పష్టమైన మార్పు తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. గెలిపిస్తే ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని, వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని నిచ్చకోల వంశీకృష్ణ చెబుతున్నారు. ఆయన ప్రచారానికి ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తుండడంతో 2వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి గెలుపు జోష్ స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

# ఆర్మూర్ 25 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ గా నిమ్మల పూజ జలంధర్ యాదవ్ ను గెలిపించండి






**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని 25వ వార్డ్ కౌన్సిలర్ గా నిమ్మల పూజ-జలంధర్ యాదవ్ ఇంటింటి ప్రచారం తిరుగుతూ సీసీ రోడ్డు, డ్రైనేజీలు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, పెన్షన్లు ఎవరికైనా రాణించో వారికి ఇప్పిస్తానని మరియు వారి 25వ వార్డు సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తానని తనను అత్యధిక మెజార్టీతో 25వ వార్డు కౌన్సిలర్ గా కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు.తనను గుర్తించి ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 25 వ వార్డు కౌన్సిలర్ గా టికెట్ ఇచ్చినందుకు తాను రుణపడి ఉంటానని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తమను నమ్మి 25వ కౌన్సిలర్ గా టికెట్ ఇచ్చినందుకు గెలిచి చూపిస్తామని మాట ఇస్తున్నాను. వార్డులో సమస్యలు ఎలాంటివైనా పరిష్కరించి ప్రజలకు మంచి చేస్తానని అందువల్ల 25వ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఆమె కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచార జోరు..

పరకాలలో ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి చల్లా ధర్మారెడ్డి





**విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, అభివృద్ధి లోపాలపై ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 2, 12, 13 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**విజేత, గణపురం :** గణపురం మండలం ఈనెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గణపురం మండలం చెల్పూరు గ్రామ శివారులో నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరు కానున్నారు అట్టి సభకు సంబంధించిన ఏర్పాట్లను ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. హెలీ ప్యాడ్, వాహనాల పార్కింగ్, విద్యుత్, మంచినీరు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. వేదిక ఏర్పాటు పనులను స్పీడప్ చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# శివంపేటలో ఘనంగా బగలాముఖీ అమ్మవారికి పల్లకిసేవ!!







**విజేత,శివంపేట :** శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో, బగలాముఖీ ట్రస్టు సభ్యుల సహకారంతో భక్తుల ఆనందోత్సవాల మధ్య శుక్రవారం బగలాముఖీ అమ్మవారికి పల్లకిసేవను నిర్వహించడం జరిగింది. భక్తుల జయజయ ధ్వనుల మధ్య నిర్వహించిన పల్లకిసేవలో బగలాముఖీ ట్రస్టు చైర్మన్ వెంకటేశ్వర శర్మ దంపతులతో పాటు శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, పత్రాల శ్రీనివాస్ గౌడ్, దేవదత్తు శర్మ, వెంకన్న శర్మ పల్లకిమోసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, రైతుసమన్వయ సమితి మాజీ అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహా రెడ్డి,మొలుగు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, సర్పంచులు వెంకటేశ్వర్, నారాయణరావు,బ్యాగరి నర్సయ్య, ప్రవీణ్ గౌడ్, కేతావత్ నరేష్,మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్,బాసంపల్లి రామగౌడ్, కొండల్, పోచగౌడ్, పత్రాల త్రినేష్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, డాక్టర్ సంద్ర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి ఎమ్మెల్యే అండతో అభివృద్ధి చేస్తా

## ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్



**విజేత చొప్పదండి :** చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ కి మద్దతుగా చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఇంటింటి ప్రచారశీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడు గుర్రాల్ల పరుగులు పెడుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధశీ గా ఉండండి

## వడ్డెశీ విజయ్ టి డి పి నాయకులు ఖమ్మం.



**విజేత ఖమ్మం టౌన్ :** త్వరలో జరిగే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లో పోటీ చేస్తామని ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెశీ విజయ్ అన్నారు. అన్ని డివిజన్ లో త్వరలో నగర కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర ను చేస్తామని చెప్పారు పాదయాత్రలో భాగంగా ఆ డివిజన్లో పార్టీ దిమ్మలను మరమ్మతులు చేయించుకుంటూ డివిజన్లో ఉన్న పరిస్థితులను సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్దామని అని అన్నారు దీనికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు నాయకులు సహకరించాలని కోరారు మన అన్న ఎన్టీఆర్ ఆశయాలు అనుగుణంగా నిత్యము మనం ప్రజలలో ఉంటూ మన ఆది నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ని చెప్పుకుంటూ మరియు మన యువ నాయకుడు నారా లోకేష్ ఈవగళం స్ఫూర్తితో మన పాదయాత్రలు ముందుకు సాగుతాయని అన్నారు ఈ పాదయాత్ర లో రాష్ట్ర నాయకులు ఖమ్మం పార్లమెంట్ అడాక్ కమిటీ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు మరియు కేతినేని హరీష్ చంద్ర పాల్గొంటారని ఒక ప్రకటనలో వడ్డెశీ. విజయ్ తెలిపారు కావున ఖమ్మం నగర కమిటీ లోని సభ్యులందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా పేరుపేరునా తెలియజేశారు.

# విద్యార్థులకు అతిధి భోజనం....



**విజేత,తరిగొప్పుల :** మండలంలోని సోలిపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు యాకూబ్ కుమార్తె నూర్జహాన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది.కామె ఆమె జ్ఞాపకార్థం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాములు మాట్లాడుతూ విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజా, పద్మావతి, సారంగపాణి, కార్తిక్ పాల్గొన్నారు.

# గెలుపు దిశగా దూసుకుపోతున్న సిపిఐ అభ్యర్థి నూనావత్ పాండురంగ







## 24వ వార్డు కంకీ కొడవలి జోరు

## ప్రజా సమస్యలతో నిత్య సంబంధం,వార్డు ప్రజల ఆశీర్వాదమే బలం

**విజేత ఏదులాపూరం :** ఏదులాపూరం మొట్టమొదటి మున్సిపాలిటీ ఎన్నికల్లో 24వ వార్డు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కంకీ కొడవలి గుర్తు అభ్యర్థి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నూనావత్ పాండురంగ గెలుపు దిశగా దూసుకుపోతున్నారు. ఇంటింటా సాగుతున్న ప్రచారంలో ప్రజల స్పందన చూస్తుంటే 24వ వార్డులో నూనావత్ పాండురంగ ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారనే చర్చ జోరుగా సాగుతోంది. అనునిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే సిపిఐ పార్టీ నుంచి వచ్చిన రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నూనావత్ పాండురంగ, వార్డులో ప్రజలు చేప్పే సమస్యలు శ్రద్ధగా విని, పరిష్కారలపై స్పష్టమైన హామీలు అందిస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదిస్తున్నారు. సిపిఐ పార్టీ అండతో సమస్యలపై భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. వార్డులో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సమస్యల వెంట మీరు ఉండండి మీ వెంట మేముంటాం అంటూ ఆశీర్వదించడం 24వ వార్డులో ప్రత్యేక ఆకర్షణగా మారింది. భారత కమ్యూనిస్టు పార్టీ అండ ప్రజల విశ్వాసం ఈ వన్నీ కలిసి నూనావత్ పాండురంగ గెలుపు బలమైన శక్తిగా నిలుస్తున్నాయి అభివృద్ధే లక్ష్యంగా సమస్యలే అజెండాగా సాగుతున్న ఈ ప్రచారం 24వ వార్డులో సిపిఐ కంకీ కొడవలి గుర్తు వైపు ప్రజలను నడిపిస్తుంది విద్యా వంతుడుగా డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించి ప్రజా సమస్యలపై ఉన్నత అవగాహనతో ముందుకు సాగుతున్న నూనావత్ పాండురంగ గెలుపుకై నిరంతరం శ్రమిస్తూ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తున్నారు. ప్రస్తుతం ఏదులాపూరం మున్సిపాలిటీ 24వ వార్డులో వినిపిస్తున్న మాట ఒక్కటే నూనావత్ పాండురంగ అడుగులు గెలుపు దిశగానే వీరి వెంట తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి, సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యులు బాణోతు రాంకోటీ, సిపిఐ కూసుమంచి మండలం కార్యదర్శి భూక్యా నర్సింహా, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బాణోతు జగన్నాథం, సిపిఐ చిన్న తండా కార్యదర్శి భూక్యా నాగరాజు, సిపిఐ నాయకులు పుచ్చకాయల రామారావు, యస్. శ్రీనివాసరావు, పిట్ల కృష్ణ మూర్తి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, నాయకులు తేజావత్ మహేష్, నూనావత్ మహేష్, లింగా రమేష్, హలావత్ వీరన్న, అజ్మీరా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బగలాముఖి శక్తిపీఠం తృతీయవార్షికోత్సవ వేడుకలు!







## ముఖ్య అతిథులుగాపుష్పగిరి పీఠాధీశ్వరులు విద్యాశంకర భారతిస్వామి.!!

## ఎటు చూసిన జనమే..బగలాముఖి నామస్మరణమే.!!!

**విజేత,శివంపేట :** సాక్షాత్తు శివుడే శివ్వంపేటకు వచ్చాడని, సకల గురుమండలమంతా శివ్వంపేటలోనే ప్రతిష్ఠించబడిందని పుష్పగిరి మహాసంస్థానం పీఠాధీశ్వరులు శ్రీశ్రీ విద్యాశంకర భారతి మహాస్వామి అన్నారు. అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన మెదక్ జిల్లా శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారి జన్మోత్సవ వేడుకలు, శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకలు బగలాముఖీ ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల లక్ష్మీవెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఎటు చూసిన అమ్మవారి భక్తజన సందోహంతో,శక్తిపీఠం పరిసరాలన్ని బగలాముఖీ నామస్మరణతో మార్మోగిపోయింది.

**సువాసీనులతో అమ్మవారికి మహాహరిద్రార్చన.**

గణపతిపూజ, పుణ్యాహావచనము,ప్రధాన దేవతా మండప స్థాపన,అగ్నిప్రతిష్ఠ అనంతరం భక్తుల జయజయ ధ్వనుల మధ్య అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన పసుపుతో వెయ్యి మంది సువాసీనులతో బగలాముఖీ అమ్మవారికి మహాహరిద్రార్చన వెయ్యి నామార్చనలతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.మహామంత్ర హావనము, మంగళహారతి, మహా మంగళనీరాజనం, భక్తులకు అమ్మవారి ప్రసాదలను అందజేశారు.

**ముఖ్య అతిథులుగా పుష్పగిరి విద్యాశంకర భారతిస్వామి.**

బగలాముఖీ అమ్మవారి జన్మోత్సవ,బ్రహ్మోత్సవ వేడుకలకు పుష్పగిరి జగద్గురు మహా సంస్థానం పీఠాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతి మహాస్వామి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప, పబ్బ మహేష్ గుప్త, స్వాతి, విగ్రహాదాతలు రమ, తిరుపతిరెడ్డి దంపతులు అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.దాత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# సమాజమే ఆవిష్కరించబడాలి

## క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆర్.పి.వి ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ





**విజేత ఖమ్మం :** మూర్ఖత్వపు పరిమళాలు వెదజల్లబడుతున్న ఈ కాలంలో సమాజమే ఆవిష్కరించబడాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం నిజాంపేటలో క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంపై ఉద్దేశపూర్వక దాడులు జరిగినప్పుడు ఆ సమాజంలోని సభ్యులు ప్రతిఘటించకపోతే కాలక్రమేణా అదే సమాజం అంతమైపోతుందని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ విలువల ఆధారంగా సమాజం మళ్లీ ఆవిష్కరించ బడాలని పిలుపునిచ్చారు. సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలని, మార్పు చట్టాలతో కంటే చైతన్యంతోనే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, అసమానతలను ఖండించే స్వరం, మానవత్వాన్ని నిలబెట్టే సంకల్పం ప్రతి ఒక్కరిలో వెలిగినప్పుడే నిజమైన పరివర్తన మొదలవుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని; గౌరవం, సమానత్వం, అవకాశాల సమన్వయమే సార్థక అభివృద్ధి అని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి---ఈ మూడింటిపై సమాజం సమానంగా నిలబడినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఐక్యత బలపడుతుందని సాదిక్ అలీ అన్నారు. నిన్నటి తప్పులను సరిదిద్దుకుంటూ, నేటి బాధ్యతను స్వీకరిస్తూ, రేపటి తరాలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. వ్యక్తి మారితే కుటుంబం, కుటుంబం మారితే గ్రామం, గ్రామం మారితే దేశం---అలా మార్పు చక్రం తిరగాలన్నారు. అందుకే 'సమాజమే ఆవిష్కరించబడాలి' అన్న సందేశాన్ని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి వి నిజాంపేట విభాగానికి చెందిన నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిజాంపేట అధ్యక్షులు డా. ఖిజరుల్లా, కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ (మున్నా), సలహాదారు హబీబ్, మాజీ కార్పొరేటర్ మజీద్, డా. ఫయాజ్, రజీయుద్దీన్, జహూర్, మౌలాలి, మహబూబ్, ముజఫ్ఫర్, మహబూబ్ అలీ, అబ్దుల్ నబీ, షఫీక్, ఇల్లియాస్, ఇమామ్, ఆజం తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆర్ పి వి పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని వారు ఆకాంక్షించారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు



**విజేత గడేపల్లి ఫిబ్రవరి 7 :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కోరారు బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ (ఏఐటీయూసీ) జిల్లా సహాయ కార్యదర్శి త్రిపుర సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, టిఎన్టీయూసీ, బీఆర్ఎస్టియూ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది కేంద్రంపై ధ్వజమెత్తిన అంజన్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో దశాబ్దాల కాలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులంతా సంఘటితంగా ఈనెల 12న గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకంపై కుట్ర: షేక్ యాకోబ్ సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్ మాట్లాడుతూ, దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించేందుకు కేంద్రం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. "నాడు వామపక్ష ఎంపీలు పార్లమెంటులో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తీసేసి, జీరామ్ పేరు పెట్టాలని చూడటం సరికాదు." ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, సిఐటియు ప్రతినిధులు దోసపాటి బిక్షం, కుర్ర వెంకన్న, కొత్తపల్లి రవి, చల్లా సుబ్బయ్య, ఏఐటీయూసీ నాయకులు సత్యనారాయణ చారి, పిట్ట వెంకటి, మరియు ఎంపీటీసీలు సందీప్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరెడ్డిగూడెంలో సంఘమిత్ర భవన నిర్మాణానికి అంకురార్పణ

## ముగ్గు పోసి పనులు ప్రారంభించిన నేతలు



**విజేత గరిడేపల్లి ఫిబ్రవరి 7 :** గరిడేపల్లి మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. పరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం మంజూరు చేసిన సంఘమిత్ర భవన నిర్మాణానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూపొందించిన ప్లాన్ మేరకు, భవన నిర్మాణ స్థలంలో నాయకులు, అధికారులు కలిసి సంప్రదాయబద్ధంగా ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య, మరియు ఉప సర్పంచ్ మేకల మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**అభివృద్ధిపై నేతల ఉత్సాహం:**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో మహిళా సమాఖ్య కార్యకలాపాలకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేవలం ప్రజా ప్రతినిధులే కాకుండా:

వార్డు సభ్యులు

సంఘ బంధ సభ్యులు ( ఈ ఓ )

గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందడుగు వేయడం విశేషం. ఈ భవనం పూర్తయితే స్థానిక మహిళా సంఘాలకు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి సులువుగా ఉంటుంది అన్నారు

# పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం





వనపర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మెగా రెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి

ఎంపీ కాంగ్రెస్ పార్టీనే

నేడు ప్రతిపక్షాలకు ఓటేసిన ప్రయోజనం లేదు

హస్తం గుర్తుపై ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి ;** తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన గురువారం వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగరంలో, వనపర్తి పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు.రాజనగరం 12వ వార్డు అభ్యర్థి అయిన నక్క రాణి రాజు ని, 11వ వార్డు అభ్యర్థి అయిన తులసి తిరుపతయాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి ఆయా వార్డుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే కి కౌన్సిలర్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో, కుంకుమ తిలకం దిద్ది, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రస్తుతం మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, రానున్న మరో 5 సంవత్సరాలు కలుపుకొని మొత్తం 8 సంవత్సరాల కాలం కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని అధికార పార్టీకి ఓటేస్తేనే వాడ వాడన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.వనపర్తి లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి నేనున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని.మన ఎంపీగా డా: మల్లురవి ఉన్నారని.కౌన్సిలర్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉంటేనే పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి సాధ్యమవుతుందని. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటేసిన ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు దీనిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.పది సంవత్సరాల దీ=నా పాలనలో వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, కేవలం కమిషన్ను దండుకోవడం కోసం చెరువు కట్టల మరమ్మత్తు చేపట్టి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. 33 వార్డులల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం దాదాపు 100 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, కాలనీలలో విద్యుద్దీకరణ, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందుకు సహకరించగలరని ఆయన సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పార్టీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూములను కబ్జా కోరల నుండి విడిపించాలి





పంచాయతీ స్వాధీనం చేసుకొని గ్రామ అవసరాల వినియోగించాలని తీర్మానం.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** కబ్జాకు గురైన గ్రామకంఠ భూములను కబ్జాదారుల చెర నుంచి విముక్తి చేసి ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని ప్రజలందరి సమక్షంలో దండు మైలారం పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభ లో గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు పాలకవర్గం ముందు ఉంచగా దండు మైలారం గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలన్నీ తీర్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన సమస్యగా కబ్జాకు గురైన గ్రామకంఠ భూములను గుర్తించి, కోట్లాది రూపాయలు విలువచేసే గ్రామకంఠం భూములను కబ్జా కోరల నుండి విడిపించి పంచాయతీ స్వాధీనం చేసుకొని గ్రామ అవసరాల వినియోగించాలని తీర్మానం చేశారు. అనంతరం పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలందరూ గ్రామసభ నుండి నేరుగా కబ్జాకు గురైన గ్రామకంఠం భూమి వద్దకు పాదయాత్రగా వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామస్తులందరూ మాట్లాడుతూ... ఒకప్పుడు నైజం పాలనాలో తంగడపల్లి అనంతరెడ్డి అనే వ్యక్తి గ్రామకంఠ భూమిలో శిస్తు వసూల్ చేసేవారని, హిస్తు కట్టని వారి భూములు ప్రభుత్వం తరఫున స్వాధీనం చేసుకునేవారని ఈ భూములన్ని ప్రభుత్వం పేరు మీదే ఉండేవని, స్వాతంత్రం వచ్చిన అనంతరం కొన్నేళ్ల తర్వాత 1960 దశకంలో తాదూరి జనార్దన్ రెడ్డి సర్పంచిగా గెలిచిన నిరక్షరాసులుగా ఉన్న ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వ గ్రామ కంఠం భూములను తాను కొన్నట్లుగా అక్రమ పత్రాలు సృష్టించి కోట్లాది రూపాయలు విలువచేసే సుమారు 4 ఎకరాల భూమిని కబ్జా చేశారని ధ్వజమెత్తారు. దండుమైలారం ప్రధాన రహదారిపై రోడ్డుకు ఆనుకొని 9800 గజాలు, రెండు ఎకరాల పైన గ్రామకంఠం భూమిని ఇదేచ్ఛగా కబ్జా చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి ఫామ్ హౌస్ లు నిర్మించే పంటలు పండిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమికి సంబంధించి పంచాయతీ ఆన్లైన్ రికార్డులు,దస్తావేజుల్లో 194 గజాల భూమి మాజీ సర్పంచ్ తాడూరు జనార్దన్ రెడ్డి పేరు మీద ఉండగా దానికి మాత్రమే ఇంటీ టాక్స్ కడుతూ మిగిలిన 9800 గజాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. నూతన పాలకవర్గం ఏర్పడ్డాక ఈ భూమిని సర్వే చేయాలని స్థానిక ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్కు సైతం పలుమార్లు ఫిర్యాదు చేశామని అయినా లాభం లేకపోయిందని, ఈ కబ్జాలపై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించకపోతే గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం వందలాదిమంది గ్రామస్తులతో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచి పెడతామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వ అధికారులు సరైన రీతిలో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం!

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది



**విజేత:హన్మకొండ/పరకాల :** శుక్రవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 1,2,10,11,13 వార్డులలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి సంక్షేమం పేరుతో దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.

## 12వ వార్డులో బిజెపి అభ్యర్థి ఆకుల లావణ్య ప్రచారం



**విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు బిజెపి అభ్యర్థి ఆకుల లావణ్య శ్రీధర్ లను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సంతోష్ కుమార్ లు వార్డు ప్రజలను కోరారు. వార్డులో కార్నర్ సమావేశంలో వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. బిజెపి అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, బిజెపిని గెలిపిస్తే అన్ని వార్డులను మోడల్ వార్డులుగా తీర్చిదిద్దామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అభ్యర్థి మాట్లాడుతూ.. వార్డ్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, సేవకుడిగా పనిచేస్తానని, వార్డులోని ప్రతి సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, గాజుల నిరంజన్ జయంత్ లాల్, ఆకుల రాంబాబు, మెంతుల సురేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**విజేత : తుర్కపల్లి :** దత్తాయపల్లిప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని లేనిచో చర్యలు తప్పవని అన్నారు. అనంతరం గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు ఆటోమేటిక్ టైమర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరు ఆఫ్ లకు గాను మూడు ట్రయల్ రన్ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా కిషన్ ,వార్డు సభ్యులు నల్లరాజు, గుంటి రాజు, ధ్యాన బోయిన నవీన్, పోచయ్య ,పరమేష్, నాయకులు జానపద ఆరె శేఖర్, విజయ్, పిట్టల రాజు ,జేరిపోతుల పవన్ గొట్టి అజయ్, సూరబోయిన విజయ్, దానబోయిన యశ్వంత్ ,పిట్టల శివ, పిట్టల మణి, గాదె గిరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అడవి పందుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి




**విజేత,తరిగొప్పుల:** వన్య మృగాలను వేటాడేందుకు వేటగాళ్ళు ఏర్పాటు చేసిన ఉచ్చుకు ఓ రైతు తన నిండు ప్రాణాలు కోల్పోయాడు. ఆడవి పందులను వేటాడేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగటు తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బొంతగట్టునాగారంలో చోటుచేసుకుంది. ఎస్సై గుగులోతు శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం బొంతగట్టునాగారం శివారు పంతులుతండాకు చెందిన నునావత్ రవి ఇరుమల్ల సత్తయ్యకు చెందిన భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నాడు. కాగా అడవిపందుల బెడద ఉండడంతో సమీప చేను రైతు జాటోతు రెడ్యా ఇరువురు కలసి చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జక్కుల నర్సయ్యను పిలుపించుకొని అడవి పందుల కోసం మొక్కజోన్న చేనులో విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం జరిగింది.కాగా శుక్రవారం సాయంత్రం బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన ఇరుమల్ల బాపురాజు(38) తన పాడిగేదేను వెతుక్కుంటూ మొక్కజొన్న చేనులోకి వెళ్లాడు.ఈ క్రమంలో అడవి పందుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కాలికి తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడని ఎస్సై తెలిపారు. మృతుడి తమ్ముడు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నునావత్ రవి,జాటోతు రెడ్యా, జక్కుల నర్సయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచార జోరు..

పరకాలలో ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి చల్లా ధర్మారెడ్డి



**విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, అభివృద్ధి లోపాలపై ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 2, 12, 13 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో పేకాట స్థావరంపై దాడి: ముగ్గురి అరెస్ట్




**విజేత గరిడేపల్లి, ఫిబ్రవరి 7 :** మండల పరిధిలోని సర్వారం గుట్టల ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఈ దాడి నిర్వహించారు.

**ముఖ్య అంశాలు:**

పరారీలో ఆరుగురు: పేకాట ఆడుతున్న మొత్తం 9 మందిలో, పోలీసులను చూడగానే ఆరుగురు వ్యక్తులు అక్కడి నుండి తప్పించుకున్నారు.

ముగ్గురి అరెస్ట్: పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

వాహనాల స్వాధీనం: ఘటనా స్థలంలో ఉన్న ఆరు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## పేకాట సావరం పై దాడి, ముగ్గురు వ్యక్తుల అరెస్ట్





**విజేత '. తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామ శివారులో గల పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు నిందితులు పెంజెర్ల రాజేందర్, దేవరి వేణు రాజ్, కోరంపల్లి సతీష్ లను అదుపులోకి అదుపులోకి తీసుకున్నట్లు, మరి కొంతమంది వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 2,07,000 రూపాయల నగదు, మూడు కార్లు, రెండు సెట్ల పేకా ముక్కలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వాసాలమర్రి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆర్గనైజ్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట సావరం పై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు ఎవరైనా పేకాట ఆడిన ఆర్గనైజ్ చేసిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్న ఎంపీడీవో గుండె బాబు

స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు సన్మానం



**విజేత కమలాపూర్ :** కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబుకు కానిపర్తి స్నేహ సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి ఘనంగా సన్మానించారు. 2023 అక్టోబర్ తో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో సర్పంచుల ఎన్నికలు వాయిదా వేస్తూ గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. కానిపర్తి, శంబునిపల్లి, కమలాపూర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గుండె బాబు ను ప్రత్యేక అధికారిగా నియమించారు. దాదాపు రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారిగా తన విధి నిర్వహణలో క్రమశిక్షణతో నిజాయితీగా ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులను సక్రమంగా నిర్వర్తించారు.ఏగ్రామంలో అయినా ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి రాగానే వెంటనే అక్కడికక్కడ పరిష్కరించేవారు కమలాపూర్ మండలంలోను మంచి పేరు సంపాదించుకున్నారు. అలాంటి వ్యక్తిని స్నేహ సేవా ఫౌండేషన్ వారు గుర్తించి సన్మానించడం మంచిదని మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుండె బాబు లాంటి అభివృద్ధి అధికారి మన మండలానికి రావడం మనం చేసుకున్న అదృష్టమని అలాంటి వ్యక్తి సేవలు మనకు చాలా అవసరమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కన్నెబోయిన కిరణ్, డైరెక్టర్ జనగాని సాంబయ్య, కన్నెబోయిన రవీందర్ పాల్గొన్నారు..

# రాష్ట్రంలోనే మొదటి క్లీన్ స్వీప్ వికారాబాద్ మున్సిపాలిటీ

34 వార్డులలో నూటికి నూరు శాతం విజయం తథ్యం

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

వికారాబాద్ మొదటి నుండి కాంగ్రెస్ కు కంచుకోట

మీడియా సమావేశంలో మాట్లాడిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. 34 వార్డులలో ఇప్పటికే రెండు వార్డులను ఏకగ్రీవంగా గెలుచుకున్నామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల సత్య భారతి వేడుక వేదికలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పట్టుబట్టి వికారాబాద్ మునిసిపల్ అభివృద్ధికి 100 కోట్ల నిధులను మంజూరు చేయించుకున్నారని ఆయన గుర్తు చేశారు. వాణిజ్యం వ్యాపారరంగాలు అభివృద్ధి చెందేందుకు తగిన ప్రోత్సాహం ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగే విధంగా మున్సిపల్ సీట్లను రిజర్వ్ చేశామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుండి దశలవారీగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిందని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరదుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. పట్టణానికి సంబంధించిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. వికారాబాద్ ను మేజర్ టూరిజం హబ్ గా చేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎందరో నిరుద్యోగులకు టూరిజం ద్వారా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీకి సీక్రెట్ గా పని చేస్తుందని ఆయన ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు గ్రూప్ వన్ పరీక్షలు ఎందుకు నిర్వహించలేదని ఆయన ప్రశ్నించారు. ఎందరో నిరుద్యోగుల పాలిట యమపాశంలా చేశారని ఆయన ధ్వజమెత్తారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పట్టుబట్టి వికారాబాద్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేవలం ఒక్క సంవత్సరానికే మంజూరు చేయించుకున్నారని ఆయన సభాముఖంగా గుర్తు చేశారు. మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి గడ్డం అనన్య, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ డిసిసిబి డైరెక్టర్ నేనావత్ కిషన్ నాయక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ చీమలదరి నరోత్తం రెడ్డి కోలుకుంద సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గెలిస్తే మౌలిక వసతులకే తొలి ప్రాధాన్యం

గజ్వేల్ లో జనసేన అభివృద్ధికి పిలుపు

13, 14వ వార్డుల్లో జనసేన తరపున ఇంటింటి ప్రచారం

గాజు గ్లాసు గుర్తుతో అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

మాటలు కాదు పనులే జనసేన రాజకీయాల పునాది



**విజేత గజ్వేల్:** గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ 13, 14వ వార్డుల అభ్యర్థులకు మద్దతుగా గబ్బర్ సింగ్ సాయి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి జనసేన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జనసేన విజయం సాధిస్తే 13, 14వ వార్డులను అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతామని హామీ ఇచ్చారు. రహదారులు,డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు,పారిశుధ్యం వంటి మౌలిక వసతులకు తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, వృద్ధులకు గౌరవం కలిగే విధంగా పాలన అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గబ్బర్ సింగ్ సాయి మాట్లాడుతూ.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ చొరవతోనే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అందిందని గుర్తు చేశారు. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. తెలంగాణ లోని కొండగట్టు దేవాలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.35 కోట్ల నిధులు కేటాయించడమే పవన్ కళ్యాణ్ సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. జనసేన మాటల రాజకీయాలు చేయదని, పనులతోనే ప్రజల ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు పథకాల పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు కనిపించడం లేదని, ప్రజల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. పవన్ కళ్యాణ్‌ను దేశమంతా గుర్తిస్తుంది. మీరు తెలంగాణ రాష్ట్రం దాటితే ఎవ్వరూ గుర్తుపట్టరు అని మహేష్ కుమార్ గౌడ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్‌పై మళ్లీ విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గబ్బర్ సింగ్ సాయి అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి జనసేన అభ్యర్థులను గెలిపించి, గజ్వేల్,ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి బలమైన పునాది వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## గ్రామ పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత



**విజేత మామడ :** గ్రామ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ మోతె రాజేశ్వర్ అన్నారు. పన్నెండులక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అదనపు భవనానికి ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డితో కలిసి శుక్రవారంరోజు భూమి పూజ చేశారు. నాణ్యతతో పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ..పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాపు రెడ్డి, పీఆర్ ఏఈ సంజయ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ చెరువును సందర్శించిన శిక్షణా ఎఫ్ఎస్ఓ లు...



**విజేత, మామడ:** మండలంలోని నల్దుర్తి గ్రామ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో గల తుర్కం చెరువును రాష్ట్ర అటవీ అకాడమీకి చెందిన నలభై నాలుగు మంది శిక్షణ ఎఫ్ఎస్ఓ లు సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు ప్రాముఖ్యత, వివిధ రకాల చెట్లు, జంతువుల, పక్షుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి అందాలను తమ కెమెరాల్లో బంధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ రేఖ భాను, ఎఫ్ ఆర్ వో శ్రీనివాసరావు, ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాస్, ఎఫ్ బి ఓ లు లక్ష్మీ, రాజు, సరిత, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొడిచన్ పల్లిలో బోర్ ను ప్రారంభించిన సర్పంచ్ ఎర్ర వెంకయ్య

త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి గ్రామంలో పూర్తి స్థాయిలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని సర్పంచ్ ఎర్ర వెంకయ్య తెలిపారు. శుక్రవారం 8 వ వార్డ్ లో బోర్ వేసి నూతనంగా మోటార్ పంప్ సెట్ ను బిగించి బోర్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతు, ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో భాగంగా 8వ వార్డ్ లో వడేపల్లి యాదగౌడ్ ఇంటిదగ్గర నూతన బోర్ వేసి నూతన మోటర్ బిగించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 5 నూతన బోర్ లు వేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీటికి, పారిశుద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామాన్ని సంక్షేమం-అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళతానని సర్పంచ్ ఎర్ర వెంకయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో గంగుల రజనీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ బొగ్గారి సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరిగని యాదయ్య, వార్డు మెంబర్ నారానీ భూశీరెడ్డి , జిపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ రాహుల్ రాజ్





**విజేత,మెదక్ జిల్లా ప్రతినిధి :** మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని గదులు, వంటశాల, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. విద్యా బోధన విధానం, హాస్టల్ పరిశుభ్రత కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, వసతి గృహాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

## క్రీడాకారులకు టీ షర్ట్,షూలు అందజేత



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పాములపర్తి గ్రామ క్రీడాకారులకు వార్డు సభ్యులు చెక్కల స్వామి,చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్ 14మంది క్రీడాకారులకు షూలు అందజేశారు.వారితోపాటు పెద్ద బోయిన రవి 14మంది క్రీడాకారులకు టీ షర్టులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని,తమ వంతు ప్రోత్సాహం క్రీడాకారులకు గ్రామ యువతకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.అనంతరం యువతను ప్రోత్సహించినందుకు క్రీడాకారులు వారిని ఘనంగా సత్కరించారు.శుక్రవారం చేబర్తి జుట్టుతో ఆడిన మ్యాచ్ లో చెక్కల చంద్రశేఖర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రివార్డు అనుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శశిధర్, స్వామి, సురేష్, చంద్రశేఖర్, వెంకటస్వామి, కృష్ణ, మహేష్,శేఖర్, బాలరాజు, గణేష్, వంశీ, బాలు, సురేష్, కుమార్, పాములపర్తి కరుణాకర్ పాల్గొన్నారు.

## జెసిఐ సికింద్రాబాద్ పారడైజ్ ఆధ్వర్యంలో 'హై-టీ డ జ్యువెలరీ షోకేస్



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** నగరంలోని ప్రముఖ సామాజిక సేవా సంస్థ జెసిఐ సికింద్రాబాద్ పారడైజ్ సభ్యుల కోసం 'జ్యువెలరీ బై నికిత' సంస్థ ప్రత్యేకంగా 'హై-టీ మరియు జ్యువెలరీ షోకేస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమాజిగూడలోని 'జ్యువెలరీ బై నికిత' షోరూమ్‌లో ఈ వేడుక జరిగింది. ఈ సందర్భంగా సంస్థ నూతనంగా రూపొందించిన అత్యద్భుతమైన ఆభరణాల కలెక్షన్‌ను ఆవిష్కరించనున్నారు. ఆధునికత మరియు సాంప్రదాయ కళానైపుణ్యం కలగలిసిన ఈ సరికొత్త డిజైన్లను జెసిఐ సభ్యుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. జెసిఐ సికింద్రాబాద్ పారడైజ్ అధ్యక్షురాలు జెఎఫ్ఎమ్ శిల్పా లింగ మాట్లాడుతూ.. సభ్యులందరి మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు, సరికొత్త ఫ్యాషన్ మరియు ఆభరణాల డిజైన్లను పరిచయం చేసే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక ప్రదర్శన మరియు విందు కార్యక్రమంలో సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అద్దె ఇల్లు దగ్ధం



**విజేత, మామడ:** మండలంలోని నల్దుర్తి గ్రామంలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా సుంచ సుశీల గంగాధర్ దంపతులు నివాసం ఉంటున్న అద్దె ఇల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దాదాపు మూడు లక్షల విలువైన వస్తువులు కాలిపోయాయని గ్రామ పంచాయతీ అధికారి శివన్న తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ సుతారి సునీత నారాయణ బాధితులను పరామర్శించి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని, విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామం లోని ఇళ్లలో చెడిపోయిన వైర్లను తొలగించి కొత్త విద్యుత్ కేబుళ్లను అమర్చుకోవాలని గ్రామస్తులకు సూచించారు.సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్తులు ప్రమాద స్థలం లో బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.



## అనంతారం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం కింద చేపట్టే అభివృద్ధి పనులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించారు,ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం గ్రామంలోని చొప్పరి వారి గుండ్ల వద్ద పనులు ప్రారంభించి అర్హులైన ప్రతి కూలీకి పని దొరికేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఉపాధి హామీ పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా గ్రామాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు,గ్రామంలో చేపట్టే పనులు నాణ్యతతో పూర్తి కావడం అత్యంత ప్రాధాన్యమని,కూలీలకు సమయానికి వేతనాలు అందేలా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు,గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులు పారదర్శకంగా అమలు కావాలని సంబంధిత సిబ్బందికి,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణకు సూచించారు.ఉపాధి హామీ పనులను గ్రామ కూలీలు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి,ఉపసర్పంచ్ కదం జయంత్,వార్డ్ సభ్యులు మల్యాల రాజశేఖర్, చొప్పరి సాయిలు,పీటర్,అక్కేమ్ ఉపేందర్,రమేష్,గోనెపల్లి లావణ్య,వెంకటేష్,గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

## బాధితులకు అనుకూలంగా సీఐడీ కొత్త 'సిటిజన్ సెంట్రిక్' సేవలు

ఇంటి వద్దే ఫిర్యాదు నమోదు... బాధితులపై మానసిక ఒత్తిడి తగ్గింపు లక్ష్యం





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సీఐడీ శాఖ ప్రజలకు మరింత సులభతరం, బాధితులకు అనుకూలమైన పోలీసింగ్ సేవలు అందించేందుకు కొత్త 'సిటిజన్ సెంట్రిక్ సిస్టమ్'ను జనవరి 27 నుంచి అమలు ప్రారంభించింది. ఈ విధానం ద్వారా ముఖ్యంగా పోక్సో కేసులు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు వంటి సున్నితమైన కేసుల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా తమ నివాసం లేదా తమకు అనుకూలమైన ప్రదేశంలోనే ఫిర్యాదు నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం బాధితులపై ఉన్న మానసిక ఒత్తిడిని తగ్గించడం, పోలీస్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం అని అధికారులు తెలిపారు. ఇటీవల రేగోడ్ మండలంలో జరిగిన ఒక హత్య కేసులో ఈ విధానాన్ని అమలు చేశారు. సీఐపీ శ్రీమతి రేణుక రెడ్డి మరియు రేగోడ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ పోచయ్య బాధితుని ఇంటికి వెళ్లి ఫిర్యాదును స్వీకరించి నమోదు చేశారు. ఈ కొత్త విధానం ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంతో పాటు ప్రజలకు మరింత సానుభూతి, బాధ్యతతో కూడిన పోలీసింగ్ సేవలు అందుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరేలా కృషిచేస్తా... -సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్రెడ్డి



**విజేత,తరిగొప్పుల:** ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరేలా కృషిచేస్తానని, గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్రెడ్డి అన్నారు. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ లింగయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు డ్రెస్ కోడ్ అందజేత



**విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో అంగన్వాడి 2 సెంటర్ లో ప్రభుత్వం అందించిన పిల్లలకు డ్రెస్ కోడ్ గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలకి ప్లేవే బోధనా పద్ధతి అందించాలని అలాగే విద్యార్థికి మొదటి గురువు కన్నతల్లి మాత్రమే అని గుర్తు చేశారు, అలాగే గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండాలన్నారు ప్రతిరోజు సెంటర్లో కోడిగుడ్లు, ఉచిత భోజనం కూడా పిల్లలకి అందించడం జరుగుతుందాని అందరూ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూదరి పరశురాములు శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ నజియా సుల్తానా, కవిత,అంగన్వాడి టీచర్లు పెంటం విజయలక్ష్మి,తాడ మాధవి లత,ఏఎన్ఎం స్వాతి,ఆశ వర్కర్లు సునీత,పుష్పలత తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 6వ వార్డు అభ్యర్థి మహమ్మద్ యునూస్ ను గెలిపించండి

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**విజేత, దేవరకొండ :** రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ పట్టణంలోని 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ యూనూస్ ను గెలుపును ఆకాంక్షిస్తూ, గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ,ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు, అభ్యర్థులు, మహిళలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు సృజనాత్మక సైన్స్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు






**విజేత మహేశ్వరం :** సెన్స్ ఫెస్ట్ 2026 తో ప్రభుత్వ పాఠశాలవిద్యార్థుల సృజనాత్మక త ను వెలుగు లో కి తీసుకొస్తున్న. ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లోని ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టెక్ ఫెయిర్ 2026 నాదర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది రంగారెడ్డి జిల్లా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, బడంగ్పేట్, బాలాపూర్, మీర్పేట్, మల్లాపూర్, కుర్మలగూడ జిల్లెల్గుడా, అల్మాస్గూడ, కర్మాంఘాట్, చంపపేట్, ఇంజాపూర్, సాహెబ్ నగర్,లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని , పనికి రాని వ్యర్థాల తో రోబో లు, డ్రోన్ నమూనా లు, వివిధ సృజనాత్మక సైన్స్ ప్రాజెక్ట్ లు ప్రదర్శనలో ఉంచి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు స్ఫూర్తి కాలేజీ లెక్చరర్ శరత్ వాలంటీర్స్ ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈవో సంకి షా, సభ్యులు, రీధి, ఆజ్రా, పూనా, మనోజ్ , సవ్య, మాధవి, సుకన్య, లక్ష్మీ, కావ్య, శ్వేత , టీచర్స్ పాల్గొని విద్యార్థుల కి బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు ఈ కార్యక్రమంలో నాదర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. డి సత్తయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్ అబ్దుల్ ఖాన్, నరేందర్ రెడ్డి బీరప్ప, రవీందర్ రెడ్డి, రమేష్ రాధిక, అమృత,రత్నా ప్రభా, గీత శ్యామల, విద్యార్థుల కు అభినందనలు తెలిపారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సృజనాత్మకత ను వెలుగు లో కి తీసుకొస్తున్న ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కు ధన్యవాదాలు తెలియజేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

## నర్సాపూర్ నియోజకవర్గం సీఎం కప్ వాలీబాల్,కబడ్డీ విజేతగా శివ్వంపేట!!





**విజేత,శివంపేట :** నర్సాపూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ వాలీబాల్,కబడ్డీ పోటీల్లో శివ్వంపేట మండలం ఘన విజయం సాధించింది.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌ల్లో శివ్వంపేట మండలానికి చెందిన క్రీడాకారులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ప్రత్యర్థులను ఓడించి విజేతలుగా నిలిచారు.ఈ పోటీల్లో వాలీబాల్,కబడ్డీ విభాగాల్లో శివ్వంపేట జట్లు ప్రారంభం నుంచే ఆధిపత్యాన్ని కొనసాగించాయి. జట్టు సమన్వయం,క్రమశిక్షణతో కూడిన ఆటతీరు,శారీరక దృఢత్వం ప్రేక్షకులను ఆకట్టుకుంది.ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో చివరి క్షణాల వరకు ఉత్కంఠ నెలకొనగా,శివ్వంపేట ఆటగాళ్లు ధైర్యంగా ఆడి విజయం సొంతం చేసుకున్నారు. విజేతలుగా నిలిచిన శివ్వంపేట మండల జట్లకు నిర్వాహకులు ట్రోఫీలు,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,క్రీడాభిమానులు మాట్లాడుతూ శివ్వంపేట మండలం క్రీడల్లో కూడా ముందంజలో ఉందని, యువత క్రీడలవైపు ఆసక్తి పెంచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ విజయంతో శివ్వంపేట మండలంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. క్రీడాకారులను గ్రామస్తులు,అభిమానులు ఘనంగా అభినందించారు.భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లోనూ శివ్వంపేట క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## ఆర్మూర్ పట్టణ కేంద్రంలో 24వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ జోరు అందుకున్న ఎన్నికల ప్రచారం

**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మేడిదల వెంకట్ గౌడ్ (రవి గౌడ్) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రచార కేంద్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటికి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతూ వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆడపడుచులు పాల్గొనడం జరిగింది. 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ వెంకట్ గౌడ్ తాను గతంలో కౌన్సిలర్ గా ఉండి అభివృద్ధి చేసిన కార్యక్రమాలను చూసి మళ్లీ ఇంకొకసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరుతూ ఇంటింటికి తిరిగి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.24వ వార్డు కౌన్సిలర్ చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరడం జరిగింది. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ గతంలో చేయబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ ముందుకు సాగుతూ తన మన భేదం లేకుండా అందరితో కలుపు గోలులో ఉండడం ఆయనకే చెందింది.ఎక్కడ చూసిన ఎప్పుడు చూసినా,ఏ సమస్య అయినా 24 గంటలు తాను పేద ప్రజలకు తాను ఉన్నానంటూ ముందుండి డ్రైనేజీ సమస్యలు,రోడ్డు మరమ్మత్తులు, చేయిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల్లో ముందుకు వెళుతూ ప్రజల్లో



మమేకమై తాను చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది.ప్రజలను 24వ కౌన్సిలర్ గా చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని, ఇంటింటి ప్రచారంలో పేర్కొనడం జరిగింది. ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తన బలాన్ని బలగాన్ని చూసి తనకు 24వ వార్డును కేటాయించడం



సంతోషకరమని తెలపడం జరిగింది. ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డికి రుణపడి ఉంటానని ఆయన తెలపడం జరిగింది.24 వ వార్డు కౌన్సిలర్గా కాంగ్రెస్కు ఓటు వేసి చేతు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో ఎన్నుకోవాలని కోరడం జరిగింది.

## ప్రమాదం జరిగేంతవరకు పట్టించుకోరా?







ప్రమాదకంగా మారిన రావిరాల బ్రిడ్జి

ఆగిన అలుగు సాగని పనులు

పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

రావిరాల గ్రామ ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

ఆగిపోయిన బ్రిడ్జి పనులు వెంటనే మొదలు పెట్టాలి

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధి రావిరాల గ్రామంలో వర్షాకాలంలో భారీ వర్షాలు కురవడంతో చెరువు నిండి చెరువు నుండి అలుగు భారీగా పారడంతో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బ్రిడ్జ్ ని తవ్వి నూతన పైప్ లైన్లు వేశారు. వాటర్ పూర్తిగా పోకపోవడంతో కొంత భాగం పైపులు తీసేవేసి తవ్వి అలాగే వదిలేశారు. చెరువు నుండి నీరు వెళ్లిపోయిన తర్వాత మళ్లీ పైప్ లైన్ వేస్తామని అధికారులు చెప్పి వెళ్ళిపోయారు. చెరువు నుండి పూర్తిగా వాటారు రావడం ఆగిపోయాయి అయినా బ్రిడ్జ్ పనులు మాత్రం సాగడం లేదు నెలలు గడుస్తున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు చేస్తున్నారు. పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా అధికారులు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జ్ పనులు చేయకుండా తవ్వి అలాగే వదిలేయడం వల్ల గ్రామానికి కొత్తగా వచ్చేవారు తెలియక ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం గ్రామ ప్రజలు ఆర్ సి ఐ లో డ్యూటీ కి వెళ్లే వాహనదారులు, ఇతర వానదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో చాలా ఇబ్బందికరంగా ఉందని తెలియక ప్రమాదం జరిగే అవకాశం ఉందని వెంటనే బ్రిడ్జి పనులు మొదలు పెట్టాలని అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.తవ్వి వదిలేసిన బ్రిడ్జ్ వద్ద పైపులు వేసి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన పాలకవర్గం పచ్చదనం వైపు అడుగులు....

**విజేత రఘునాథ్ పల్లి :** రఘునాథ్ పల్లి మండలం లోని ఖీల షాపురం ?గ్రామ నర్సరీ పర్యవేక్షణ: పచ్చదనం వైపు అడుగులు గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీని ఈరోజు సర్పంచ్ శాగ కవిత అశోక్, ఉప సర్పంచ్ బక్క సరిత, మల్లేష్,కలిసి సందర్శించారు. రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేసే ప్రక్రియలో భాగంగా వారు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు.

**ప్రధాన అంశాలు:**

క్షేత్రస్థాయి పరిశీలన: సర్పంచ్ శాగ కవిత, అశోక్, ఉప సర్పంచ్ బక్క సరిత, మల్లేష్,నర్సరీలోని ప్రతి విభాగాన్ని తిరిగి చూశారు. మొక్కల పెరుగుదల, నీటి సౌకర్యం మరియు ఎరువుల వినియోగంపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నూతన విత్తనాల ప్యాకెట్ల తయారీ: నర్సరీలో కొత్తగా విత్తనాలు నాటే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా: మట్టి, ఎరువు మరియు ఇసుక మిశ్రమంతో పాలిథీన్ కవర్లను (ప్యాకెట్స్) నింపే పనిని వేగవంతం చేశారు. నాణ్యమైన నూతన విత్తనాలను ఎంపిక చేసి, ప్రతి ప్యాకెట్‌లో శాస్త్రీయ పద్ధతిలో విత్తనాలు నాటేలా పర్యవేక్షించారు. ముఖ్యంగా నీడ నిచ్చే చెట్లు, పండ్ల మొక్కలు మరియు పూల మొక్కల విత్తనాలకు ప్రాధాన్యతనిచ్చారు. సిబ్బందికి దిశానిర్దేశం: నర్సరీ కార్మికులతో మాట్లాడి, మొక్కల సంరక్షణలో ఎటువంటి అశ్రద్ధ వహించకూడదని వారు ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం నీరు పట్టాలని సూచించారు.

**సర్పంచ్ శాగ కవిత, మాట్లాడుతూ**

'మన గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చడమే మా లక్ష్యం. నర్సరీలో పెరుగుతున్న ప్రతి మొక్క రేపు మన ఊరికి ఆస్తిగా మారుతుంది. అందుకే విత్తనం నాటే దశ నుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. ఆమె తెలిపారు దీనికి హాజరైన గ్రామ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ అల్లిబిల్లి శీను కారోబార్ పుప్పాల లక్ష్మి నరసింహ, వార్డ్ మెంబర్స్ సంఘీ రాజు, పానుగంటి సరిత, శాగ అనిత జంగారాని ఉమా, నక్క కొమరమ్మ దర్శనం, ఎం డి రేష్మ



బేగం ఎం డి గౌస్ రంగు మురళి తదితరులు,పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ లను సందర్శించిన మహేశ్వరం డిసిపి కె.నారాయణ రెడ్డి





**విజేత, ఇబ్రహీంపట్నం :-** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఖానాపూర్, సీతారాంపేట్ పోలింగ్ కేంద్రాలను మహేశ్వరం డిసిపి కె.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఆయన తోపాటు ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు, సీఐ మద్ది.మహేందర్ రెడ్డి పోలీసు అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ధ్యేయం

ఆదరిస్తే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాం

నిజామాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రమోద్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కుల అందజేత

డ్వాక్రా సంఘాలకు రూ. 200 కోట్ల రుణాలు పంపిణీ

రూ. 700 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

నిజామాబాద్ జిల్లాపై వరాల జల్లు కురిపించిన సీ.ఎం





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అన్ని కులాలు, అన్ని మతాల వారికి సమ ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణను అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింతగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ళ కాలంలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కొలువుల జాతరను కొనసాగించామని గుర్తు చేశారు.నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్ధీపూర్ శివారులో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో కలిసి ముఖ్యమంత్రి సాయంత్రం 4.00 గంటల సమయానికి బర్ధీపూర్ చేరుకోగా, హెలిప్యాడ్ వద్ద ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఇతర ప్రజాప్రతినిధులు సీ.ఎంకు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.తెలంగాణ యూనివర్సిటీలో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో వేర్వేరుగా నిర్మించనున్న ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులకు సీ.ఎం శంకుస్థాపన చేశారు. అలాగే, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్వాయి లో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులకు, రూ.600 కోట్లతో ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు, తెలంగాణ యూనివర్సిటీలో రూ. 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, రూ.43 కోట్లతో ఆడిటోరియం, పరిపాలనా భవనం (అడ్మిన్ బిల్డింగ్), సీఎస్ఈ భవనం విస్తరణకు సంబంధించిన పనులకు, రూ. 21 కోట్లతో రోడ్ల నిర్మాణం, విస్తరణ తదితర పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీలో రూ. 18 కోట్లను వెచ్చిస్తూ నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ కు ప్రారంభోత్సవం చేశారు.1614 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 200 కోట్ల విలువ చేసే చెక్కును పంపిణీ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య, సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను సీ.ఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన నిజామాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నిజామాబాద్ గడ్డ మీద నుండే ప్రజాకవి దాశరథి నా తెలంగాణా కోటి రతనాల వీణ అని నినదించారని గుర్తు చేశారు. ఇదే జిల్లా నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు వంటి నిజాయితి కలిగిన మచ్చ లేని నాయకులు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు, కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగిన గత పాలకులు నిజామాబాద్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని సీ.ఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. అందుకే 1931 సంవత్సరంలోనే నిజామాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటైనప్పటికీ, స్మార్ట్ సిటీగా గుర్తింపు దక్కలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై స్థానిక పార్లమెంటు సభ్యుడు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి బాట పట్టిస్తామని సీ.ఎం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ జిల్లాకు చెందిన దివంగత నేత డి.శ్రీనివాస్ పీ.సీ.సీ అధ్యక్షుడిగా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎల్పీ నేతగా ఉంటూ తమ పార్టీని రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ సారథ్యం, తన నాయకత్వంలో రానున్న 2029 ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వమే వరుసగా అధికారంకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పోరేషన్ సహా, ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత రెండేళ్ళ కాలంలోనే ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం రూ.1045 కోట్ల నిధులను కేటాయించామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, మున్సిపల్ పట్టణాలకు 17,400 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామని సీ.ఎం వెల్లడించారు. అయితే తమ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే భయంతో మెజారిటీ బల్దియాలలో మేయర్లు, చైర్మన్లుగా కొనసాగిన ప్రతిపక్ష పార్టీల వారు ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రగతిని అడ్డుకున్నారని ఆక్షేపించారు. ఇప్పుడు ప్రజలకు మంచి అవకాశం వచ్చిందని, మున్సిపల్ ఎన్నికలలో ప్రజా ప్రభుత్వాన్ని ఆదరిస్తే పట్టణాలు, నగరాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు నూటికి నూరు శాతం ప్రభుత్వం కంకణబద్ధమై కృషి చేస్తుందని సీ.ఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లాకు ఎయిర్ పోర్ట్ తెస్తామని, ప్రాణహిత-చేవెళ్ళ 21(ఎ) ప్యాకేజీ పనులను పూర్తి చేయించి 2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వసతి కల్పిస్తూ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు రూ. 9వేల కోట్లు చెల్లించిందని, మహిళా సంఘాలకు వెయ్యి అద్దె బస్సులు అందించామని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఉచిత విద్యుత్, రాయితీపై రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 3.17 కోట్ల మందికి ప్రతీ నెల సన్న బియ్యం పంపిణీ, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు 500 చొప్పున బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నామని అన్నారు. ఇదివరకు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే రైతులు పంటలు పండిస్తూ ఆత్మగౌరవంతో జీవనాలు వెళ్లదీస్తున్నారని అన్నారు.తనపై ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని లేనిపోని విమర్శలు చేసినా పట్టించుకోనని, అన్ని కులాలు, మతాలను సమన్వయము చేస్తూ తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ప్రధాన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. బహిరంగ సభలో వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, ఆరికెల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేత


# వివాహం చేసుకున్న వారికి రూ.10 లక్షల విరాళం.. కీలక ప్రకటన చేసిన ఆదానీ!



అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ గురువారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. జీత్- దివా వివాహ జీవితాన్ని ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్నారని ప్రకటించారు. ఈ ఆనందకరమైన సందర్భంగా వారిద్దరికీ తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ చిన్న కుమారుడు జీత్ అదానీ, అతని భార్య దివా షాతో కలిసి వికలాంగులైన మహిళలకు వారి మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సహాయం చేయడానికి ప్రారంభించిన 'మంగళ్ సేవా' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భయం, అభద్రతతో వైవాహిక జీవితం ముందుకు సాగదని, ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని ఈ చొరవ ప్రారంభించినట్లు ఆయన అన్నారు. ఈ సంవత్సరం కొత్తగా వివాహం చేసుకున్న 500 మంది వికలాంగ మహిళలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జీత్ అదానీ చెప్పారు. కొత్తగా వివాహం చేసుకున్న వికలాంగులైన మహిళలను స్వావలంబన చేయడం, వారికి సురక్షితమైన భవిష్యత్తును అందించడం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. దీని కింద ప్రతి సంవత్సరం 500 మంది మహిళలకు ఈ సహాయం అందించనున్నారు. ఈ సందర్భంగా దివా షా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**500 మంది వికలాంగ మహిళలకు ఒక్కొక్కరికి**

**రూ.10 లక్షలు:**

"మంగళ సేవా" చొరవ కింద వివాహం చేసుకునే 500 మంది వికలాంగ మహిళలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించాలనే అదానీ ఫౌండేషన్ నిబద్ధతను జీత్ అదానీ పునరుద్ఘాటించారు. ఈ చొరవ మొదటి వార్షికోత్సవాన్ని పునరుద్ఘాటిస్తూ అదానీ విమానాశ్రయాల డైరెక్టర్ జీత్ అదానీ మాట్లాడుతూ, ఫౌండేషన్ కుటుంబాలతో మాట్లాడినప్పుడు వికలాంగ మహిళలు ఆనందంగా ఉండలేరని, ఆర్థిక, ఆరోగ్యం, దీర్ఘకాలిక భద్రత గురించి కూడా ఆందోళనలు ఉంటాయని గ్రహించామని అన్నారు. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చే వడ్డీ ప్రతి సంవత్సరం లబ్ధిదారునికి మద్దతు ఇస్తుందని, 10 సంవత్సరాల తర్వాత మొత్తం మొత్తం ఆమెదే అవుతుందని జీత్ అదానీ అన్నారు. "ఈ ఎఫ్‌డి కేవలం డబ్బు కాదు.. ఇది హామీ. ఇది ఒక మహిళ తన జీవితాన్ని నమ్మకంగా ప్లాన్ చేసుకోవడానికి శక్తినిచ్చే భద్రతా కవచం. మంగళ్ సేవ కేవలం ఇవ్వడం గురించి కాదు, కలిసి నిలబడటం గురించి అని చాలా త్వరగా మేము గ్రహించాము." అని అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జీత్ అదానీ 21 మంది వికలాంగులైన వధువులను, వారి భర్తలను కలిశారు.

**ఒక్కొక్కరికి 10 లక్షలు: గౌతమ్ అదానీ**

అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ గురువారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. జీత్- దివా వివాహ జీవితాన్ని ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్నారని ప్రకటించారు. ఈ ఆనందకరమైన సందర్భంగా వారిద్దరికీ తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సరిగ్గా ఒక సంవత్సరం క్రితం ఈ రోజున జీత్ -- "మంగళ సేవ"ను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారని, ప్రతి సంవత్సరం కొత్తగా వివాహం చేసుకున్న 500 మంది వికలాంగ సోదరీమణులకు ప్రతి సోదరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారని అన్నారు. అలాగే ఈ చొరవ అదే అంకితభావం, నిబద్ధతతో కొనసాగుతుందని ఆయన అన్నారు.

# ఆ విషయంలో ఆలస్యమైతే రూ.75 వేల జరిమానా..? ఏప్రిల్ 1 నుంచి భారీ షాక్!

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు 2026 ద్వారా పన్ను నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆడిట్ సంబంధిత విషయాలలో నిర్లక్ష్యం ఇప్పుడు ఖరీదైనదిగా మారవచ్చు. అందుకే ఆదాయ పన్ను చెల్లింపులుదారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు 2026 ద్వారా పన్ను నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నట్లు సూచించింది. ముఖ్యంగా ఆడిట్ సంబంధిత విషయాలలో నిర్లక్ష్యం ఇప్పుడు ఖరీదైనదిగా మారనుంది. కొత్త ప్రతిపాదన ప్రకారం, ఆడిట్ నివేదికలు లేదా అకౌంటెంట్ నివేదికలను సకాలంలో సమర్పించడంలో విఫలమైతే భారీ జరిమానాలు విధించనున్నారు. ప్రభుత్వం విచక్షణా జరిమానా వ్యవస్థను స్థిర, "గ్రేడెడ్ ఫీజు" వ్యవస్థతో భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నియమాలు ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వస్తాయి. 2026-27 పన్ను సంవత్సరం నుండి అమలులోకి వస్తాయి.




**ఆలస్యం చేస్తే 75,000 రూపాయల జరిమానా**

ఆర్థిక బిల్లులో ప్రతిపాదించిన సెక్షన్ 428, సెక్షన్ 63 ప్రకారం, ఆడిట్ సమ్మతికి ప్రాధాన్యత ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులు తమ ఖాతాలను ఆడిట్ చేయడంలో లేదా ఆడిట్ నివేదికను సకాలంలో దాఖలు చేయడంలో విఫలమైతే, వారికి కనీసం 75,000 రూపాయలు జరిమానా విధించనున్నారు. ముఖ్యంగా కేవలం ఒక రోజు ఆలస్యం అయినా 75,000 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఆలస్యం 30 రోజుల కంటే ఎక్కువ ఉంటే జరిమానా రూ.150,000కి పెరుగుతుంది.

**అకౌంటెంట్ నివేదికలలో జాప్యానికి భారీ**

**జరిమానాలు:**

అకౌంటెంట్ నివేదికలను సకాలంలో సమర్పించడంలో విఫలమైతే సెక్షన్ 172 కఠినమైన జరిమానాలను కూడా విధిస్తుంది. పన్ను చెల్లింపుదారుల అకౌంటెంట్ నివేదికను దాఖలు చేయడంలో విఫలమైతే మొదటి నెలకు రూ.50,000 రుసుము చెల్లించాలి. ఆలస్యం కొనసాగితే ఈ జరిమానా రూ.1 లక్షకు పెరుగుతుంది. ఆడిట్‌లు, ప్రొఫెషనల్ నివేదికలను తేలికగా తీసుకునే అలవాటును వదిలివేయాలని ప్రభుత్వం స్పష్టంగా చెబుతోంది ఈ నియమం ముఖ్యంగా ఆడిట్‌లు తప్పనిసరి అయిన వ్యాపారాలు, నిపుణులను ప్రభావితం చేస్తుంది.

**పన్ను చెల్లింపులో అలసత్వానికి అవకాశం లేదు:**

అయితే, సాధారణ పన్ను చెల్లింపుదారులకు కొంత ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను ఆలస్యంగా దాఖలు చేయడానికి రుసుము పరిమితం చేశారు. రూ.5 లక్షల వరకు మొత్తం ఆదాయం ఉన్నవారికి, ఈ రుసుము గరిష్టంగా రూ.1,000 ఉంటుంది. ఇతర సందర్భాల్లో గరిష్ట రుసుము రూ.5,000. ఈ కొత్త వ్యవస్థ పన్ను చెల్లింపుదారులకు నియమాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని ప్రభుత్వం చెబుతోంది. మొత్తంమీద ఆర్థిక బిల్లు 2026 పన్ను సమ్మతిలో అలసత్వానికి ఆస్కారం లేదని స్పష్టం చేస్తుంది.

# 40 ఏళ్ల వయసులో మీ డబ్బుతో ఇలా చేయండి!

# రిటైర్మెంట్ తర్వాత మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఉండదు!




40 ఏళ్లు ఆర్థికంగా కీలక దశ. ఈ వయస్సులో పెరుగుతున్న ఖర్చులు, పదవీ విరమణ భవిష్యత్తు కోసం ప్రణాళిక అవసరం. జీతం పెరిగినప్పుడు పెట్టుబడులు పెట్టడం, అప్పులను తగ్గించుకోవడం, 6-12 నెలల అత్యవసర నిధిని నిర్మించడం ముఖ్యం. కార్పొరేట్ హెల్త్ కవరేజ్ సరిపోదు; స్వతంత్ర బీమా అవసరం. 40 ఏళ్లు.. ఆర్థికంగా చాలా ప్రమాదకరం. మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువగా సంపాదిస్తూ ఉంటారు. మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువగా ఖర్చు చేస్తుంటారు. స్కూల్ ఫీజులు పెరుగుతాయి, తల్లిదండ్రుల వయస్సు, గృహ రుణాలు అంతులేనివిగా అనిపిస్తాయి. జీవనశైలి అప్‌గ్రేడ్‌లు మీరు గమనించకుండానే వస్తాయి. పదవీ విరమణ సిద్ధాంతపరంగా అనిపించడం మానేసి, అసౌకర్యంగా వాస్తవంగా అనిపించడం ప్రారంభించే దశాబ్దం కూడా ఇదే.

**మీకు 40 ఏళ్లు ఉంటే.. డబ్బు విషయంలో ఇలా వ్యవహరించండి!**

మీ జీతం పెరిగితే ప్రతి ఇంక్రిమెంట్‌లో కనీసం సగభాగాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టండి. మీ రిస్క్ ప్రొఫైల్ ఆధారంగా ఫ్లీూా, జూఫీ, గ్రాఫీ, డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ వంటి మార్గాలను ఎంచుకోండి. ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి పరిపూర్ణ సమయం కోసం వేచి ఉండకండి. మీ ఆదాయం అత్యధికంగా ఉన్నప్పుడు సరైన సమయం. మీ 40 ఏళ్ల వయసులో కూడా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లు లేదా వ్యక్తిగత రుణాలు ఉంటే రిటైర్మెంట్ నాటికి అవి చాలా భారం అవుతాయి. వాటిని వీలైనంత త్వరగా క్లియర్ చేసుకోండి. ఉద్యోగం లేకుండా మీ వద్ద ఉన్న సేవింగ్స్‌తో మీ 20 ఏళ్ల వయసులో మూడు నెలల ఖర్చులు సరిపోయి ఉండవచ్చు. మీ 40 ఏళ్ల వయసులో కనీసం ఆరు నుండి పన్నెండు నెలల వరకు లక్ష్యం పెట్టుకోండి. ఈ దశలో ఉద్యోగ నష్టాల నుండి కోలుకోవడం కష్టం. హెల్త్ ఇన్సూరెన్స్ కోసం కార్పొరేట్ కవర్ సరిపోదు. ఒకే ఆసుపత్రిలో చేరడానికి అనేక లక్షలు ఖర్చవుతుంది. స్వతంత్ర కుటుంబ ఫ్లోటర్ పాలసీని కొనుగోలు చేసి, సూపర్ టాప్ అప్‌ను యాడ్ చేసుకోండి. భారతదేశంలో వైద్య ద్రవ్యోల్బణం సాధారణ ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగా ఉంది. మీ 40 ఏళ్లలో దీనిని విస్మరించడం వల్ల తరువాత పదవీ విరమణ పొదుపులు ఆవిరి అయిపోతాయి. మీ కుటుంబం మీ ఆదాయంపై ఆధారపడి ఉంటే, మీ జీవితానికి సరైన బీమా ఉండాలి. మీ 50 ఏళ్ల వయసు కంటే 40 ఏళ్ల వయసులో పెద్ద టర్మ్ ప్లాన్ చాలా చౌకగా ఉంటుంది. తక్కువ ప్రీమియంతో వస్తున్నప్పుడే తీసుకోవడం ఉత్తమం. 40 ఏళ్లలో ఉన్న చాలా మంది వ్యక్తులు చాలా సంవత్సరాలుగా కొనుగోలు చేసిన మ్యూచువల్ ఫండ్‌లు కలిగి ఉన్నారు. ఏకీకృతం చేయండి. పనితీరు తక్కువగా ఉన్న నిధులను తీసివేయండి. స్పష్టమైన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిదీ సమలేఖనం చేయండి.

# విమానంలో బాలున్ని ఎక్కనివ్వని ఎయిర్‌లైన్స్.. తర్వాత ఏం జరిగిందో తెలుసా? షాకిచ్చిన కోర్టు



కేసును విచారించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్‌లైన్స్ ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిబ్బంది ప్రవర్తన ఇతరులను వేధించడం ద్వారా ఆనందం పొందినట్లుగా ఉందని కోర్టు పేర్కొంది. ఎయిర్‌లైన్స్ సమర్పించిన సర్క్యులర్ పూర్తిగా కల్పితమని కమిషన్ కనుగొంది. అంతర్జాతీయ విమానాలకు.. కేరళలోని ఎర్నాకుళం జిల్లా వినియోగదారుల కమిషన్ ఒక విమానయాన సంస్థకు భారీ జరిమానా విధించింది. ఈ కేసులో విమానయాన సిబ్బంది నియమాలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, ఒక పిల్లవాడిని ప్రయాణించకుండా నిరోధించడం జరిగింది. ఈ నిర్లక్ష్యం ఒక కుటుంబానికి మానసిక క్షోభ, ఆర్థిక నష్టానికి దారితీసింది. ఈ సంఘటన జూలై 2013లో జరిగింది. జోసెఫ్ అనే ప్రయాణికుడు తన కుటుంబంతో కొచ్చి నుండి దోహా (ఖతార్) కు ప్రయాణిస్తున్నప్పుడు జరిగింది. అతను సమయానికి విమానాశ్రయానికి చేరుకుని బోర్డింగ్ పాస్ కోసం అభ్యర్థించాడు. కానీ విమానయాన పర్యవేక్షకుడు తన మైనర్ బిడ్డకు పాస్ ఇవ్వడానికి నిరాకరించాడు. ఆ పిల్లవాడి వీసా పాత పాస్‌పోర్ట్‌పై ముద్ర వేసినట్లు ఉందని, అందుకే అతను ప్రయాణించలేడని ఎయిర్‌లైన్ సిబ్బంది వాదించారు. జోసెఫ్ పాత, కొత్త పాస్‌పోర్ట్‌లను ఒకేసారి సమర్పించాడు. తల్లిదండ్రులకు పాస్‌లు మంజూరు అయ్యింది. కానీ పిల్లవాడిని వెనక్కి తీసుకున్నారు. దీనితో మొత్తం కుటుంబం ప్రయాణించకుండా ఆగిపోయింది. జోసెఫ్ సిబ్బందిని వేడుకుంటూ తాను ఏవైనా జరిమానాలు చెల్లిస్తానని చెప్పాడు. కానీ వారు నిరాకరించారు. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్‌లో మరుసటి రోజు టిక్కెట్లను రద్దు చేసుకుని కొత్తవి కొనవలసి వచ్చింది. ఆశ్చర్యకరంగా మరుసటి రోజు ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఎటువంటి ప్రశ్నలు వేయకుండా అదే పాత పాస్‌పోర్ట్, వీసాను ఉపయోగించి ఆ బిడ్డకు బోర్డింగ్ పాస్ జారీ చేసింది. ఆ కుటుంబం దోహాకు సురక్షితంగా చేరుకుంది. ఇది మొదటి ఎయిర్‌లైన్ సిబ్బంది తప్పు అని నిరూపించింది. ఎమిరేట్స్ సిబ్బందికి ఇమ్మిగ్రేషన్ నియమాల గురించి పూర్తిగా తెలుసని జోసెఫ్ అన్నారు. అయితే అతన్ని ఆపిన విమానయాన సంస్థ తన తప్పును అంగీకరించే బదులు, ఖతార్ సర్క్యులర్‌ను ఉదహరించింది. దీనిని కోర్టు తరువాత మోసపూరితమైనదని తీర్పు ఇచ్చింది. 2026లో బంగారం, వెండి, రాగి ధరలు భారీగా పెరుగుతాయా బాబా వంగా అంచనా ఏంటి?

**ఎయిర్‌లైన్ వాదనలన్నీ కల్పితమే: కోర్టు**

కేసును విచారించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్‌లైన్స్ ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిబ్బంది ప్రవర్తన ఇతరులను వేధించడం ద్వారా ఆనందం పొందినట్లుగా ఉందని కోర్టు పేర్కొంది. ఎయిర్‌లైన్స్ సమర్పించిన సర్క్యులర్ పూర్తిగా కల్పితమని కమిషన్ కనుగొంది. అంతర్జాతీయ విమానాలకు ఇమ్మిగ్రేషన్ నియమాలు అన్ని విమానయాన సంస్థలకు ఒకటేనని కోర్టు పేర్కొంది. ఒక విమానయాన సంస్థ (ఎమిరేట్స్) ఒక ప్రయాణికుడిని అంగీకరించడం అసాధ్యం. మరొక విమానయాన సంస్థ అదే పత్రాన్ని నిలిపివేస్తుంది. ఇది సేవలో లోపానికి స్పష్టమైన నిదర్శనం.

## రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్..!

## పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే! లిస్ట్ ఇదే..



దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసింది. నిర్వహణ పనుల కారణంగా అక్టోబర్ 7, 8 తేదీలలో కాజీపేట-డోర్నకల్, విజయవాడ-గుంటూరు, సికింద్రాబాద్-వరంగల్ రూట్లలోని 8 రైళ్లు సేవలను నిలిపివేశాయి. దీంతో ప్రయాణికులకు రైళ్లు ముఖ్యమైన రవాణా మార్గంగా ఉండగా, ఈ రద్దు ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. మన దేశంలో ప్రతి రోజు కొన్ని లక్షల మంది రైళ్లలో ప్రయాణిస్తూ ఉంటారు. అతి తక్కువ ఛార్జీలతో ఎక్కువ దూరం ప్రయాణించాలంటే రైళ్లకు మించిన మార్గం లేదు. పేద, మధ్యతరగతి వారికి రైల్వేలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే రద్దీని దృష్టిలో పెట్టుకొని పండగల సీజన్‌లో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతూ ఉంటుంది. అలాగే కొన్ని సందర్భాల్లో రైళ్లను రద్దు కూడా చేస్తుంది. తాజాగా దక్షిణ మధ్య రైల్వే కొన్ని రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసింది. వాటి లిస్ట్ ఇలా ఉంది..

రైలు నంబర్ 67765 కాజీపేట-డోర్నకల్
రైలు నంబర్ 67766 డోర్నకల్ -విజయవాడ
రైలు నంబర్ 67768 విజయవాడ -- డోర్నకల్
రైలు నంబర్ 67767 డోర్నకల్ -- కాజీపేట
రైలు నంబర్ 67769 విజయవాడ -గుంటూరు
రైలు నంబర్ 67770 గుంటూరు -- విజయవాడ
రైలు నంబర్ 67761 సికింద్రాబాద్-వరంగల్
రైలు నంబర్ 67762 వరంగల్ -- సికింద్రాబాద్

నిర్వహణ పనుల కారణంగా ఈ రైళ్లు తాత్కాలికంగా రద్దు చేశారు. ఈ నెల 7 నుంచి 8వ తేదీ వరకు ఈ రైళ్లు రద్దు అయ్యాయి. ఆ తర్వాత యథా విధిగా నడవనున్నాయి.

## పెట్టుబడిదారుల అదృష్టాన్నే మార్చేసింది..

# రూ.1 లక్ష పెట్టుబడిపై రూ.78 లక్షలు!



శుక్రవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. రోజు చివరిలో కంపెనీ షేర్లు 6.31% లేదా రూ.200.25 పెరిగి రూ.3374.65 వద్ద ముగిశాయి. ఇంట్రాడే గరిష్ట ధర రూ.3,491.80. ఈ కాలంలో కంపెనీ 52 వారాల గరిష్ట.. భారతీయ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులు ఎల్లప్పుడూ మల్టీబ్యాగర్ రాబడిని అందించగల స్టాక్‌ల కోసం వెతుకుతూ ఉంటారు. ఈ సందర్భంలో తంగమాయిల్ జ్యువెలరీ కీలక పాత్ర పోషించింది. శుక్రవారం కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. ఇది పెట్టుబడిదారుల ఉత్సాహాన్ని పెంచింది. గణాంకాల విషయానికొస్తే, ఈ స్టాక్ దాదాపు 10% పెరిగి రూ.3491.80 గరిష్ట స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా ఈ స్టాక్ గత 10 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. రూ.1 లక్ష పెట్టుబడి రూ.78 లక్షలకు పైగా పెరిగింది. కంపెనీ పెట్టుబడిదారులకు బహుళ-బ్యాగర్ రాబడిని ఎలా అందించిందో తెలుసుకుందాం.

**రూ.లక్ష పెట్టుబడి రూ. 78 లక్షలు:**

తంగమయిల్ జ్యువెలరీ షేర్లు దీర్ఘకాలికంగా అద్భుతమైన రాబడితో పెట్టుబడిదారులను ఆశ్చర్యపరిచాయి. ఫిబ్రవరి 2016లో కంపెనీ షేర్ల ధర దాదాపు రూ.89.37గా ఉంది. ఆ సమయంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుడు దాదాపు 1,118 షేర్లను పొందేవాడు. రూ.50 లక్షల గృహ రుణంపై రూ.20 లక్షలు ఆదా.. ఎలాగో తెలిస్తే మైండ్ బ్లాంకే.. సూపర్ ట్రిక్! తదనంతరం జూలై 2023లో కంపెనీ 1:1 బోనస్ షేరు ఇష్యూను ప్రకటించింది. ప్రతి పెట్టుబడిదారుడు తన వద్ద ఉన్న ప్రతి షేర్‌కు ఒక బోనస్ షేరును అందుకున్నాడు. దీనితో షేర్ల సంఖ్య 2,236కి పెరిగింది. ఫిబ్రవరి 6, 2026 నాటికి, కంపెనీ స్టాక్ ధర రూ.3,491.80కి చేరుకుంది. ఈ 2,236 షేర్ల మొత్తం విలువ దాదాపు రూ.78.07 లక్షలు. ఈ పెట్టుబడి మల్టీబ్యాగర్‌కు బలమైన ఉదాహరణగా నిలిచింది.

**స్టాక్ మార్కెట్లో కంపెనీ పరిస్థితి**

శుక్రవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. రోజు చివరిలో కంపెనీ షేర్లు 6.31% లేదా రూ.200.25 పెరిగి రూ.3374.65 వద్ద ముగిశాయి. ఇంట్రాడే గరిష్ట ధర రూ.3,491.80. ఈ కాలంలో కంపెనీ 52 వారాల గరిష్ట ధర రూ.4,138.15. 52 వారాల కనిష్ట ధర రూ.1,526.45.

## సైబర్ ఎటాక్‌కు గురయ్యాయా? డబ్బులు కోల్పోయారా? అయితే మీకు నష్టపరిహారంగా రూ.25 వేలు వస్తాయి! ఎలాగంటే?




డిజిటల్ చెల్లింపులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, సైబర్ మోసాల ప్రమాదాన్నీ కలిగి ఉన్నాయి, ముఖ్యంగా వృద్ధులు సులభంగా లక్ష్యంగా మారుతున్నారు. వారి భయం, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడాన్ని మోసగాళ్లు ఆసరా చేసుకుంటున్నారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి, చిన్న-విలువ మోసాలకు రూ. 25,000 వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రతిపాదించింది. కాయిన్‌కు రెండు వైపులు అన్నట్లు.. డిజిటల్ చెల్లింపులతో ఎంత సౌకర్యం ఉందో, అంతే ప్రమాదం కూడా ఉంది. కేవలం నగదు మాత్రమే చెలామణిలో ఉన్నప్పుడు దొంగతనాలు, దోపిడీలు జరిగిన సమయంలో ప్రజలు ఆర్థిక నష్టాలను చవిచూసేవారు. కానీ డిజిటిల్ చెల్లింపులు, బ్యాంకింగ్ వ్యవస్థ వచ్చిన తర్వాత సైబర్ మోసాలతో నొప్పి తెలియకుండా నిమిషాల్లోనే చాలా డబ్బు నష్టపోతున్నారు. ముఖ్యంగా ఈ సైబర్ క్రైమ్‌కు వృద్ధులే ఎక్కువగా బలవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డిజిటల్ మోసానికి సంబంధించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇందులో మోసగాళ్ళు సీనియర్ సిటిజన్ల భయం, సాంకేతిక అసౌకర్యం, నమ్మకాన్ని ఉపయోగించుకుని వారి జీవిత పొదుపును నిమిషాల్లో దోచుకున్నారు. అనేక సంఘటనలు చాలా తీవ్రంగా ఉన్నాయి, మోసానికి గురైన వృద్ధులు ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారు. ఇప్పుడు పెరుగుతున్న ఈ ముప్పు దృష్ట్యా, డిజిటల్ చెల్లింపులలో డబ్బు కోల్పోయిన కస్టమర్లకు ఆర్థిక ఉపశమనం అందించడం గురించి మాట్లాడింది. వృద్ధులకు డిజిటల్ లావాదేవీలను మరింత సురక్షితంగా ఉంచాలని కూడా సూచించింది. ఫిబ్రవరిలో జరిగిన సమావేశంలో చిన్న-విలువ మోసపూరిత లావాదేవీలకు వినియోగదారులకు రూ.25,000 వరకు పరిహారం చెల్లించవచ్చని ప్రతిపాదించారు. డిజిటల్ మోసానికి గురైన బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించడానికి, వ్యవస్థపై విశ్వాసాన్ని కొనసాగించడానికి ఇది ఉద్దేశించబడింది. డిజిటల్ మోసం వేగంగా పెరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం పెద్ద రిలీఫ్‌ను అందిస్తుంది. డిజిటల్ మోసగాళ్ళు తరచుగా సీనియర్ సిటిజన్లను బ్యాంకు అధికారులు, పోలీసులు లేదా ప్రభుత్వ సంస్థలుగా నటిస్తూ బెదిరిస్తారు. కొన్నిసార్లు ఖజ అప్డేట్ల ముసుగులో లేదా కొన్నిసార్లు వారి ఖాతాలను బ్లాక్ చేస్తామని వారు లేదా వ్యక్తిగత సమాచారాన్ని సంగ్రహిస్తారు.

# "కొలెస్ట్రాల్" అంటే ఆహారమే కాదు, ఒత్తిడి కూడా యోగా'తో కళ్లెం వేయొచ్చా

**యోగాసనాలు, ధ్యానంతో ఒత్తిడి దూరం - గుండె ఆరోగ్యానికి తొలి మెట్టు!**

"కార్డియాక్ రిహాబిలిటేషన్" ఇపుడు విస్తృతంగా వాడుకలో ఉన్న పదం. యోగా సాధనతో గుండె జబ్బులు అదుపు చేయడం, గుండె పనితీరును మెరుగుపర్చడం దీని ఉద్దేశం. యోగాతో గుండె జబ్బులు అదుపులో ఉంటాయా? గుండె పనితీరును మెరుగుపరుచుకోవచ్చా? అంటే అవుననే చెప్తున్నాయి వైద్య పరిశోధనలు. అనాదిగా వస్తోన్న యోగాపై దృష్టి సారించిన వైద్యులు గుండెను గాడిలో పెట్టే ""కార్డియాక్ రిహాబిలిటేషన్"" ప్రోగ్రామ్ లో యోగాకూ స్థానం కల్పించారు. రోజురోజుకీ పెరిగిపోతున్న ఒత్తిడిని భరింలేక చతికిలపడిపోతున్న గుండెకు యోగా వెన్నుదన్నుగా నిలుస్తుందని చెబుతున్నారు. అనుక్షణం గుండెను దెబ్బతీయటానికి కాచుకొని చూస్తున్న ముప్పు కారకాలను ఆదిలోనే తుదముట్టించడంలో యోగా చక్కని ఫలితాలు ఇస్తుందని చెప్తున్నారు.

యోగా అంటే :

సంపూర్ణ ఆరోగ్యం సాధించడమే యోగా లక్ష్యం. శరీరం జబ్బుల బారిన పడకుండా కాపాడుకోవడంతోపాటు మానసికంగానూ చురుకుగా ఉండటం యోగా ప్రత్యేకత. శరీరాన్ని, మనసును ఒక గాడిలో పెట్టే ప్రక్రియ. వేదకాలంలో ఎన్నో యోగాసనాలు, మార్గాలను పతంజలి మహర్షి క్రోడీకరించి "అష్టాంగ యోగా"ను అందించారు.

యోగాతో ఏం సాధించవచ్చు :

ఆహారం, పరిశుభ్రత, నైతిక విలువలతో పాటు శరీరంలోని ప్రతి కండరం, ప్రతి కీలుపై పట్టు సాధించుకోవచ్చు. శ్వాసను క్రమబద్ధీకరించటం, అసంకల్పిత వ్యవస్థలపై నియంత్రణ పెంచుకోవచ్చు. మనసు గాడి తప్పకుండా ఏకాగ్రత సాధించవచ్చు. మొత్తంగా శరీర సామర్థ్యాన్ని పెంపొందించుకోవటానికే కాకుండా మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవటానికి యోగా ఎంతో ఉపయోగపడుతుంది. వృద్ధులు, యువకులు అన్న తేడా లేకుండా గుండెజబ్బులు భయపెడుతున్నాయి. పట్టణాలు, గ్రామాలు అనే భేదాల్లేకుండా అన్ని వయసుల వారిని, అన్ని ప్రాంతాల వారినీ చుట్టుముడుతున్నాయి. మారిన ఆహార పదార్థాలు, పద్ధతులు, తగ్గిపోతున్న శారీరక శ్రమ, పెరిగిపోతున్న ధూమపానం, మద్యపానంలాంటి వ్యసనాలకు తోడు పని ఒత్తిడి కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలో బీపీ, షుగర్, అధిక బరువు, ఊబకాయం బారిన పడుతున్నారు. జీవనశైలి జబ్బులను నియంత్రించడంలో యోగా ఎంతో ఉపయోగపడడం కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. గుండెజబ్బు బాధితులకే కాకుండా వాటి బారిన పడకుండా ముందస్తుగా కాపాడుకోవడానికీ దోహదం చేస్తోంది. మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రతికూల ఆలోచనలకు కళ్లెం వేస్తుంది. గుండెజబ్బుల నుంచి త్వరగా కోలుకోవటానికి యోగా ఎంతో తోడ్పడుతుంది.

గుండె పనితీరు ఎలా పెరుగుతుందంటే! :

గుండె జబ్బులు, గుండె పోటు బారిన పడిన వారు సర్జరీ, స్టెంట్స్, యాంజియోప్లాస్టీ చేయించుకుంటారు. ఆ తర్వాత చాలామంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతుంటారు. ఇలాంటి వారు తిరిగి ఉద్యోగాలు, రోజు వారీ పనులు చేసుకునేలా, మున్ముందు మళ్లీ సమస్యల బారినపడకుండా "కార్డియాక్ రిహాబిలిటేషన్" పద్ధతులు తోడ్పడతాయి. గతంలో గుండె ఫిట్‌నెస్ పైనే ప్రధానంగా దృష్టి పెట్టి అవసరమైన వ్యాయామాలను సూచించేవారు. కానీ, గుండె సామర్థ్యం పెంచడం ఒక్కటే కాకుండా మానసిక ఒత్తిడి తగ్గించుకోవటం, రోగనిరోధకశక్తి పెంపొందించుకోవటం చాలా ముఖ్యం. అందుకే యోగా ప్రారంభించి ధ్యానం, ప్రాణాయామం చేస్తుంటే ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం (వేగల్ టోన్) పెరుగుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. మానవ దేహంలో "వేగస్ నాడి" అతి పెద్ద కపాల నాడి. శ్వాస ప్రక్రియ, గుండె వేగం, జీర్ణ క్రియ ప్రక్రియలన్నీ దీంతో ముడిపడినవే. కాబట్టి ధ్యానం, ప్రాణాయామం ద్వారా మెరుగ్గా ఉంచుకోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన నుంచి తేలికగా బయటపడొచ్చు. ముఖ్యంగా రక్తపోటు అదుపులోకి రావడంతో గుండె వేగం, శ్వాసవేగం తగ్గుతాయి. ధ్యానం వల్ల మనసు పూర్తి ప్రశాంతమైన స్థితిలోకి వెళ్లి గుండె ఆరోగ్యానికి మేలు చేసే మెలటోనిన్ ఉత్పత్తి అవుతుంది.

అధ్యయనాలూ చెబుతున్నాయి :

కార్డియాక్ రిహాబిలిటేషన్‌లో యోగాను చేర్చిన తర్వాత గణనీయమైన మార్పులు గుర్తించినట్లు వైద్యులు చెప్తున్నారు. సమస్యల నుంచి త్వరగా కోలుకోవడంతోపాటు త్వరగా మామూలు జీవితం గడుపుతున్నట్టు వెల్లడించారు. గుండెజబ్బు బాధితులకు యోగా ప్రయోజనాలను శాస్త్రీయంగా నిరూపించటానికి పెద్దఎత్తున ప్రయత్నాలూ సాగుతున్నాయని, ×జవీ= వివిధ ఆరోగ్యకేంద్రాల్లో విస్తృత అధ్యయనం నిర్వహిస్తోందని తెలిపారు.

స్పష్టమైన మార్పులివే :

( ఇన్సులిన్ సంబంధిత గుండెజబ్బు బాధితుల్లో యోగా మంచి ఫలితాలు ఇస్తోందని వర్జీనియా విశ్వవిద్యాలయ పరిశోధకులు అధ్యయనం పేర్కొంది. ( గాఢంగా శ్వాస తీసుకోవటం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఒత్తిడి, ఆందోళనల నుంచి బయటపడటానికి సహకరిస్తోందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం వెల్లడించింది. ( ప్రాణాయామం, ఆసనాలు, ధ్యానం వల్ల శ్వాస వేగం తగ్గినట్లు ఐజీబీఎంఆర్ పత్రికలో వెలువడిన అధ్యయనం పేర్కొంది. ( హఠయోగ సాధనతో గుండె రక్తనాళాల్లో రక్తపోటును తట్టుకునే సామర్థ్యం పెరిగిందని, గుండె కండరం బలోపేతమవుతోందని హాంకాంగ్ పరిశోధకుల అధ్యయనం వెల్లడించింది. ( యోగా సాధనతో గుండె వేగం, రక్తపోటు తగ్గుముఖం పడుతున్నట్టు భారతీయ వైద్యుల పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

శరీరమంతా నవోత్తేజం :

పైపైన శ్వాస తీసుకుంటుంటే అవసరమైనంత ఆక్సిజన్ శరీరంలోని అవయవాలన్నింటికీ అందదు. కానీ, ప్రాణాయామం ద్వారా గాఢంగా శ్వాస తీసుకుంటే ఒంట్లోని అన్ని కణాలకు తగినంత ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. గుండె వైఫల్యం, ఊపిరితిత్తుల జబ్బులున్న వారిలో శ్వాస వేగం వల్ల ఆయాసం వస్తుంది. ఇలాంటి వారికి ప్రాణాయామం మంచి ఫలితాన్నిస్తుంది. శ్వాస తీసుకోవటానికి సాయం చేసే కండరాలు బలోపేతం కావడంతో పాటు ఆందోళన, ఉద్రేకం నియంత్రణ సామర్థ్యం పెంపొందుతుంది. మనసు ప్రశాంత స్థితిలోకి వెళ్లి దీర్ఘకాల ఒత్తిడి స్థాయి తగ్గుతుంది. శరీరంలోని మలినాలు, ప్రతికూల భావనలు బయటకు వెళ్లిపోయి సానుకూల ధోరణి అలవడుతుంది. రక్తప్రసరణ మెరుగుపడి నాడీ వ్యవస్థ పుంజుకుని మొత్తంగా శరీరం నవోత్తేజంతో తొణికిసలాడుతుంది. గుండెజబ్బులకు చికిత్స తీసుకునేవారు, శస్త్రచికిత్స చేయించుకున్నవారు కనీసం 3 నెలల పాటు యోగా సాధన చేస్తే త్వరగా కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయి.

ఖర్చులేని, సురక్షిత పద్ధతి :

గుండెజబ్బులకు దారితీసే మధుమేహం, అధిక రక్తపోటు వంటి ముప్పును తప్పించుకోవడం మన చేతుల్లోనే ఉంది. సరైన ఆహారం, వ్యాయామం, శారీరక శ్రమకు తోడు యోగాను జతచేస్తే అద్భుత ప్రయోజనం ఉంటుంది. యోగా సాధన ఖర్చు లేని పని. చాలా తేలిక పైగా జిమ్‌లో మాదిరిగా పెద్ద పెద్ద పరికరాల అవసరం లేదు. కుటుంబ సభ్యుల్లో ఒక్కరు ప్రారంభించినా మిగిలిన వారికి ప్రోత్సాహంగా ఉంటుంది.

# టీమ్ ఇండియాకు భారీ షాక్.. గాయంతో ప్రపంచకప్‌కు యువ బౌలర్ దూరం!

**టీ20 ప్రపంచకప్ 2026లో అన్ని జట్లను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటి చాలా మంది ప్లేయర్లు గాయాల కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకొగా.. మరికొంతమంది కొన్ని మ్యాచులకు దూరమయ్యారు.**



టీ20 ప్రపంచకప్ (౦20 2026) 2026లో అన్ని జట్లను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటి చాలా మంది ప్లేయర్లు గాయాల కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకొగా.. మరికొంతమంది కొన్ని మ్యాచులకు దూరమయ్యారు. రేపటి నుంచి టీ20 ప్రపంచ కప్ మ్యాచులు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. భారత జట్టుకు ఊహించని షాక్ తగిలింది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా మోకాలి గాయం కారణంగా ఈ మెగా టోర్నీ మొత్తానికి దూరమైనట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి 4న నవీ ముంబైలో దక్షిణాఫ్రికాతో జరిగిన అన్-అఫీషియల్ వార్మప్ మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్న సమయంలో ఆయన ఈ గాయానికి గురయ్యాడు. తన మొదటి ఓవర్‌లోనే రనప్ మధ్యలో రెండుసార్లు ఆగిపోయిన హర్షిత్, తీవ్రమైన నొప్పితో ఇబ్బంది పడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఆ మ్యాచ్‌లో కేవలం ఒక ఓవర్ మాత్రమే వేసిన ఆయన 16 పరుగులు ఇచ్చాడు. వైద్య పరీక్షల అనంతరం హర్షిత్ రాణా గాయం తీవ్రత అధికంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో అతను పూర్తిగా కోలుకునేందుకు కనీసం 3 వారాల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో హర్షిత్ రాణా పూర్తిగా టీ20 ప్రపంచ కప్‌కు దూరమవ్వడం ఫిక్స్ అయింది. దీంతో భారత పేస్ విభాగంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే మరో కీలక ఆటగాడు వాషింగ్టన్ సుందర్ కూడా గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉండటంతో మేనేజ్‌మెంట్‌కు సవాళ్లు పెరిగాయి. ఫిబ్రవరి 7 నుంచి భారత్ తన ప్రపంచకప్ వేటను ప్రారంభించాల్సి ఉండగా, ఈ లోపే హర్షిత్ స్థానంలో ఒక సమర్థవంతమైన రీప్లేస్‌మెంట్‌ను ఎంపిక చేయాల్సి ఉంది. ప్రస్తుతానికి బీసీసీఐ నుండి హర్షిత్ గాయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇదిలా ఉంటే హర్షిత్ రాణా స్థానాన్ని భర్తీ చేసేందుకు సెలక్టర్లు ప్రధానంగా ముగ్గురు ఆటగాళ్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అనుభవజ్ఞుడైన మొహమ్మద్ సిరాజ్, పొడవైన ప్రసిద్ధ్ కృష్ణ, ఎడమచేతి వాటం పేసర్ ఖలీల్ అహ్మద్‌లలో ఒకరికి అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కీలకమైన టోర్నీకి ముందు ఇలాంటి పరిణామాలు జట్టు కూర్పును దెబ్బతీస్తాయనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. త్వరలోనే బీసీసీఐ తన తుది నిర్ణయాన్ని ప్రకటించి, కొత్త ఆటగాడిని జట్టులోకి ఆహ్వానించనుంది.

# పాపం ఢిల్లీ..మరోసారి ఛాంపియన్ గా బెంగుళూరు

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి చరిత్ర సృష్టించింది. 2026 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఛాంపియన్ గా బెంగళూరు నిలిచింది.**



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి చరిత్ర సృష్టించింది. 2026 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఛాంపియన్ గా బెంగళూరు నిలిచింది. ఇప్పటికే 2024 ఛాంపియన్ గా నిలిచిన బెంగళూరు.. ఇప్పుడు ఢిల్లీ మరోసారి ఓడించి, మరోసారి ఛాంపియన్ గా అవతారం ఎత్తింది. ఇవాళ జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఢిల్లీ పైన గ్రాండ్ విక్టరీ కొట్టింది బెంగళూరు. దీంతో ఢిల్లీ పైన ఆరు వికెట్లతో విజయం సాధించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, రెండోసారి ఛాంపియన్ అయింది.౦ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ, 204 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు ముందు ఉంచింది. అయితే ఈ లక్ష్యాన్ని 19.4 ఓవర్లలో బెంగళూరు ఛేదించి రెండోసారి ఛాంపియన్ గా నిలిచింది. ఈ సందర్భంగా కేవలం నాలుగు వికెట్లు కోల్పోయిన బెంగళూరు గ్రాండ్ విక్టరీ కొట్టింది. స్మృతి మందాన 87 పరుగులతో రెచ్చిపోగా, జార్జియా వాల్ 79 పరుగులతో రాణించారు. దీంతో బెంగుళూరు బయటపడింది. అటు ఇప్పటి వరకు ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు ప్రతిసారి ఫైనల్ కు వచ్చి ఓడిపోవడం నిరాశకు గురి చేసింది.

## రెండోసారి బెంగళూరుకు టైటిల్...ఢిల్లీకి షాక్

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంటులో ఛాంపియన్ అయింది బెంగళూరు. దీంతో ఈ టోర్నమెంట్ ఇప్పటివరకు రెండు సార్లు ఛాంపియన్ అయిన జట్టుగా బెంగుళూరు సరికొత్త రికార్డు సృష్టించింది. 2023 సంవత్సరంలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఆ సందర్భంగా ముంబై ఇండియన్స్ మొదటి టైటిల్ గెల్చుకుంది. అప్పుడు ఫైనల్ దాకా వచ్చి ఢిల్లీ క్యాపిటల్స్ మహిళలు జట్టు ఓడిపోవడం చూశాం. ఆ తర్వాత 2024లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్ ఫైనల్ దాకా వచ్చి ఓడిపోయింది. ఆ సమయంలో బెంగళూరు ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించి మొట్టమొదటిగా టైటిల్ గెలుచుకుంది. ఇక చివరి 2025 సీజన్ సందర్భంగా కూడా ఢిల్లీ క్యాపిటల్స్ ఫైనల్ దాకా వచ్చి 8 పరుగుల తేడాతో ముంబై చేతిలో చిత్తుగా ఓడిపోయింది. దీంతో హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో రెండోసారి ముంబై ఇండియన్స్ మహిళల జట్టు ఛాంపియన్ గా నిలిచింది. అయితే ఈ 2026 టోర్నమెంటులో స్మృతి మందాన కెప్టెన్సీలో మరోసారి బెంగళూరు టైటిల్ గెల్చుకోవడం గమనార్హం. ఓవరాల్ గా ముంబై ఇండియన్స్ రెండు టైటిల్స్ గెల్చుకోగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు రెండుసార్లు కూడా ఛాంపియన్ అయింది. అటు వరుసగా నాలుగు సార్లు ఫైనల్ దాకా వచ్చి ఢిల్లీ క్యాపిటల్స్ ఓడిపోవడం చూశాం. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో ఫైనల్ లో బెంగళూరు టాస్ గెలిచి మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. దానికి తగ్గట్టుగానే ప్లాన్స్ అమలు చేసింది బెంగళూరు. ఈ నేపథ్యంలోనే బెంగళూరుకు చెందిన స్మృతి మందాన 87 పరుగులు సాధించగా మరో బ్యాటర్ వోల్ 79 పరుగులతో రెచ్చిపోయింది. వీళ్ళిద్దరి కాంబినేషన్ లో మంచి పార్టనర్ షిప్ వచ్చింది. దీంతో గ్రాండ్ విక్టరీ కొట్టింది బెంగళూరు.

# విక్టరీపై విరాట్ కోహ్లీ పోస్ట్- స్మృతి మంధానకు స్పెషల్ విషెస్

**మహిళల ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ గా నిలిచిన ఆర్సీబీ జట్టుపై విరాట్ కోహ్లీ ప్రశంసలు- గర్వంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసిన స్టార్ బ్యాటర్**





పోరాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్ గా నిలవడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. అద్భుతమైన విజయం సాధించిన ఆర్సీబీ మహిళల జట్టుకు, మేనేజ్ మెంట్ కు విరాట్ శుభాకాంక్షలు తెలిపాడు. కెప్టెన్ స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టును చూసి గర్వపడాలని అన్నాడు. రెండోసారి ఛాంపియన్ గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారని అభినందించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్ స్టాగ్రామ్ లో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'రెండోసారి ఛాంపియన్ గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టు, మేనేజ్ మెంట్‌కు శుభాకాంక్షలు. ఈ విజయానికి మీరు నిజమైన అర్హులు. ఈ అద్భుతమైన క్షణాలను ఆస్వాదించండి' అని విరాట్ కోహ్లీ ఆర్సీబీ ట్రోఫీ ఫొటోను షేర్ చేస్తూ రాసుకొచ్చాడు. మహిళల జట్టు నెగ్గడంతో విరాట్ పోస్టు పెట్టడంపై ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ లో తమ జట్టు కూడా ఇదే రిపీట్ చేయాలని ఆశిస్తున్నట్లు కామెంట్లు పెడుతున్నారు.

ఆర్సీబీ విజయంపై ఎవరేమన్నారంటే

ఆర్సీబీ విజయంపై బాలీవుడ్ నటి, విరాట్ సతీమణి అనుష్క శర్మ పోస్ట్ షేర్ చేశారు. 'ఆర్సీబీ మహిళల మరోసారి సాధించారు. హిస్టరీ రిపీట్ చేశారు' అని తన ఇన్ స్టా స్టోరీలో రాసుకొచ్చారు బిగ్ మూమెంట్, బిగ్ లీడర్స్. స్మృతి మంధాన అతిపెద్ద వేదికపై గర్వంగా నిలబడింది. జార్జియా నుంచి మద్దతు అద్భుతం. ఆర్సీబీ మహిళలు రెండో డబ్ల్యూపీఎల్ కిరీటం అందుకున్నారు. దిల్లీ కూడా బాగా పోరాడింది. - మిథాలీ రాజ్ (టీమ్ఇండియా మాజీ కెప్టెన్)

మహిళల క్రికెట్ లో మరో అరుదైన చరిత్రను లిఖించారు. స్మృతి మంధాన ప్రదర్శన అద్భుతం. జట్టులోని ప్రతీ ఒక్కరూ బాగా ఆడారు. ఆర్సీబీ జట్టుకు హార్దిక శుభాకాంక్షలు - హెచ్ డీ కుమారస్వామి, కేంద్ర మంత్రి డబ్ల్యూపీఎల్ ఫైనల్ అద్భుతం. కానీ దిల్లీ వరుసగా నాలుగుసార్లు ఫైనల్ ఓడడం బాధకరం. ఆర్సీబీ టోర్నీ ఆసాంతం బాగా ఆడింది. ఛాంపియన్ గా ముగించింది- దినేశ్ కార్తిక్ (మాజీ క్రికెటర్) జ్వరంతోనే బరిలోకి ఈ ఫైనల్ లో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన (87 పరుగులు, 41 బంతుల్లో) సూపర్ ఇన్నింగ్స్ తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. అయితే మంధాన జ్వరంతో బాధపడుతూనే ఈ మ్యాచ్ లో బరిలో దిగినట్లు ఆర్సీబీ కోచ్ మలోలన్ రంగరాజన్ తెలిపాడు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ జట్టు కోసం బరిలో దిగడాన్ని ఆయన కొనియాడాడు. మేరకు మ్యాచ్ అనంతరం ప్రెస్ మీట్ లో రంగరాజన్ చెప్పాడు. 'ఫైనల్ మ్యాచ్ లో మంధాన అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అయితే ఈ మ్యాచ్ కు ముందు మంధాన తీవ్రమైన ఫ్లూతో బాధ పడుతోంది. చాలా అనారోగ్యంగా ఉంది. కానీ ఆ ప్రభావం మ్యాచ్ మీద పడలేదు. దీని గురించి నేను ఆమెతో మాట్లాడినప్పుడు, 'ప్రాబ్లమ్ ఏం లేదు, నేను ఆడతాను' అని చెప్పింది. గత ఏడాది కాలంగా ఆమె మంచి ఫామ్‌లో ఉంది. అయిత ఆమె ఈ రోజు ఆడిన ఇన్నింగ్స్‌ను వర్ణించడానికి మాత్రం నాకు మాటలు చాలడం లేదు. మంచి టైమింగ్ తో బ్యాటింగ్ చేసింది. వీలు చిక్కినప్పుడు ఎటాకింగ్ మోడ్ లోకీ మారింది. బ్యాటింగ్ లో ఆమె ఒక మేధావి. తన ఆటను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రంగరాజన్ పేర్కొన్నాడు. కాగా, గురువారం వడోదర వేదికగా దిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన డబ్ల్యూపీఎల్ ఫైనల్ లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. దిల్లీ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 4 వికెట్లు కోల్పోయి 19.4 ఓవర్లలో ఛేదించింది. స్మృతి మంధాన (87 పరుగులు), జార్జియా వోల్ (79 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. మంధానకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది.

# వాట్సాప్‌లో తిరుమల, శ్రీశైలం దర్శనం టికెట్లు ఇంట్లో నుంచే ఈజీగా పొందొచ్చు!

**ఏపీలోని ప్రముఖ దేవాయాలన్నింటి సేవలూ ఆన్ లైన్ ద్వారా పొందొచ్చు! - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా నిమిషాల్లోనే సేవా టికెట్లు పొందే అవకాశం!**

ప్రముఖ పుణ్యక్షేత్రాలలో దైవ దర్శనం ప్రశాంతంగా జరగాలంటే కొన్నిసార్లు నానా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా పండగలు, వ్రతాలు, ప్రత్యేక తిథుల టైమ్‌లో దేవస్థానాలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. అలాంటి టైమ్‌లో దేవుడి దర్శన కోసం గంటల తరబడి క్యూలైన్‌లో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అయితే, ఇకపై అలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. తిరుమల వేంకటేశ్వరస్వామి మొదలు శ్రీశైలం, విజయవాడ, శ్రీకాళహస్తి, సింహాచలం, కాణిపాకం, అన్నవరం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు సంబంధించిన దర్శనం టికెట్లు మొబైల్ లోనే ఈజీగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తోంది ఏపీ ప్రభుత్వం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల ద్వారా ఉన్న చోటు నుంచే ఆన్ లైన్‌లో నిమిషాల్లోనే దర్శనం టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరి, ఎలా బుక్ చేసుకోవాలి ఏ ఏ సేవలు అందుబాటులో ఉంటాయి? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఏపీ దేవాదాయ శాఖ తిరుమల సహా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఆర్జిత సేవలు, దర్శనాల టికెట్ల బుకింగ్ కోసం "మన మిత్ర" పేరుతో వాట్సప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఆలయాలకు కానుకలు కూడా ఈ-హుండీ ద్వారా పంపే అవకాశం కల్పిస్తోంది. భక్తులు ఇంగ్లీష్, తెలుగు భాషల్లో మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా దేవాలయాలకు సంబంధించిన సేవలు పొందవచ్చు. అంతేకాదు, వాట్సప్‌లో అక్షరాలు ఎంటర్ చేయడం తెలియని వారు.. తమకు ఏం సేవలు అవసరమనేది వాయిస్ ద్వారా కూడా చెప్పే అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. అంతేకాకుండా, వాట్సాప్‌లో ఆలయాల దర్శనం, సేవా టికెట్లు బుక్ చేసుకునేటప్పుడు ట్రాన్సాక్షన్స్ విఫలమైతే డబ్బులు తిరిగి చెల్లించే వీలు కల్పిస్తోంది.

ఎలా బుక్ చేసుకోవాలంటే

దేవాలయాలకు సంబంధించిన సేవలను సులువుగా పొందడానికి "95523 00009" అనే వాట్సాప్ నెంబర్ ను ప్రవేశ పెట్టారు. దీని ద్వారా ంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రముఖ దేవాలయాలకు సంబంధించిన దర్శనాలు, సేవలు పొందొచ్చు. దర్శనం టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

వాట్సాప్ లో దర్శనం టికెట్లు ఎలా పొందాలంటే? మీరు ముందుగా మీ మొబైల్ లో "9552300009" అనే నంబర్ సేవ్ చేసుకొని "ఎఱ" అని మెస్సేజ్ చేయాలి. అప్పుడు ' (సేవలు ఎంచుకోండి) అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి కాస్త కిందకు స్క్రోల్ చేస్తే "దేవాలయ బుకింగ్ సేవలు అనే ఆప్షన్ కనిపిస్తుంది. అనంతరం శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం, విజయవాడ, శ్రీకాళహస్తి ఇలా ఏపీలోని ప్రముఖ టెంపుల్స్ నేమ్స్ డిస్ ప్లే అవుతాయి. అప్పుడు మీరు ఏ ోవాలయం వెళ్లాలనుకుంటున్నారో ఆ టెంపుల్ ను సెలెక్ట్ చేసి నిర్ధారించండిఅనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఉదాహరణకు మీరు విజయవాడ దుర్గమ్మను దర్శించుకోవాలనకుంటే ఆ టెంపుల్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత వాట్సాప్ లో ఒక మెస్సేజ్ వస్తుంది. దాని కింద 'దర్శనం చేయండి' అనే ఆప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేస్తే సేవల పట్టిక ఓపెన్ అవుతుంది. అందులో కావలసిన సేవ (ఉదాహరణకు- 'శ్రీ అమ్మవారి అష్టోత్తర నామార్చన')ను ఎంపిక చేసుకోవాలి. ఆపై కాస్త కిందకు స్క్రోల్ చేస్తే "తేదీ ఎంచుకోండి" అనే ఆప్షన్ ఉంటుంది. అక్కడ మీరు ఏ తేదీన వెళ్లాలనుకుంటున్నారో ఆ డేట్ ఎంపిక చేసి బటన్ ను నొక్కాలి. ఆ తర్వాత లెక్ట్ చేసుకుని, కొనసాగించండ బటన్ ను నొక్కాలి. నెక్ట్స్ మీరు ఎంత మంది ఆ టెంపుల్ కి వెళ్లాలనుకుంటున్నారో సెలెక్ట్ చేసుకుని, వారి పేరు, ఆధార్ లేదా ఇతర ఱు వివరాలు, గోత్రం, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి కొనసాగించండ బటన్ ను ప్రెస్ చేయాలి. తరువాత వచ్చే స్క్రీన్ నందు వ్యక్తుల, పూజా, రుసుము వివరాలు సరిచూసుకొని 'జశీఅటఱతీఎ' నొక్కితే పేమెంట్ శీజ్‌ఱశీఅం వస్తాయి. అనంతరం పేమెంట్ పద్ధతిని ఎంచుకుని పేమెంట్ చేయాలి. పేమెంట్ కంప్లీట్ అయ్యాక బుక్ అయిన టికెట్ భక్తులకు వాట్సాప్ లో వస్తుంది. అప్పుడు భక్తులు ఈ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకుని దర్శానికి వెళ్తే సరిపోతుంది. అంతే, ఇలా సింపుల్ గా మీరు ఉన్న చోటు నుంచే మీకు కావాల్సిన టైమ్ లో దర్శన టికెట్ బుక్ చేసుకోవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com